DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS, GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 268 100399 స్థానిత పత్రికల రిజిస్టరు నెం 45

గోలకొండపత్రిక

100399 హైద్రాబాద్ 26-8-1958 మంగళవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

హై'బాద్‌లో ప్రభుత్వవ్యాయామ కళాశాల

ఆగస్టు 20 నుండి మదర్స అలియాలో ప్రారంభం

హైద్రాబాద్, ఆగస్టు 25

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 20నుండి మదర్సఅలియలో వ్యాయామ కళాశాలను ప్రారంభించినది.

ఆంధ్రప్రదేశ్ క్రీడల ఇన్‌స్పెక్టర్ శ్రీ హబిబుల్లా వలుసేని ఈ కళాశాలకు ఇన్‌ఛార్జిగా ఉంటారు.

మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటినుండి అభ్యర్థుల్ని తీసుకొంటారు. హబిబుల్లాహ సేని నాయకత్వంలో నియమించబడిన ఒక కమిటీ ఒక స్త్రీతో సహా 18 గురిని డిప్లొమా కోర్సుకు, ఇద్దరు స్త్రీలతో సహా 18 గురిని సర్టిఫికెట్ కోర్సుకూ ఎన్నుకొన్నది. (ఎ- ఎన్- ఎస్)

కిర్లోస్కర్ మరియు ఇతర ప్రఖ్యాతివహించిన తయారీలు
ఎలక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు, కుటుంబములకు, వ్యవసాయమునకు,
పారిశ్రామిక సంస్థలకు పనికివచ్చు పంపుసెట్లు,
అంగీకరింపబడిన డిస్ట్రిబ్యూటర్లు.

ఉపద్రష్ట & సన్స్,
1. దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6914

వచ్చేమార్చిలోగ 4400 గ్రామీణ సహకార పరపతిసంఘాలు

ఆంధ్రప్రదేశ్‌కు 13 పూర్వాభివృద్ధి బ్లాకులు

రూ. 18వేలకు పైబడిన ఖర్చుతో గాంధీజయంతినాడు పని ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

మహాత్మాగాంధీ జయంతి నాడుఅంటేవచ్చేఅక్టోబరు రెండవ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో 13 పూర్వాభివృద్ధిబ్లాకులను ప్రారంభించేందుకు కేంద్రసమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ అనుమతించింది. ఈ బ్లాకులలో సాలుకు రు. 18 వేలకు మించని ఖర్చుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతారు.

మరో 12 రాష్ట్రాలలోనూ హిమాచల ప్రదేశ్‌లోనూ కూడా ఇలాంటి బ్లాకులను ప్రారంభించేందుకు కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖఅనుమతించింది. ఆ బ్లాకులలో కూడా ఆదే తేదీన పని ప్రారంభమవుతుంది.

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ 150 పూర్వాభివృద్ధి బ్లాకులను అక్టోబరు రెండవతేదీన ఏర్పరిచేందుకు అనుమతించింది. వాటి రాష్ట్రాలవారి వివరాలిచ్చ:

[illegible]ప్రదేశ్ 13, అస్సాం 5, బీహారు 17, బొంబాయి 21, మధ్యప్రదేశ్ 11, మద్రాసు 10, ఒరిస్సా 9, పంజాబు 6, ఉత్తర ప్రదేశ్ 28, పశ్చిమ బెంగాలు 11, కేరళ 4, మైసూరు 8, రాజస్థాన్ 6, హిమాచల ప్రదేశ్ 1.

వ్యవసాయోత్పత్తిని పెంపొందించవలసిన ఆవశ్యకత దృష్ట్యా, పూర్వాభివృద్ధి బ్లాకులలో సుశిక్షితులయినసిబ్బందిని అంటే ఒక బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరునూ, ఒక వ్యవసాయ విస్తరణోద్యోగినీ, అయిదుగురు గ్రామ సేవకులనూ నియమించవలసిందని రాష్ట్రప్రభుత్వాలను కోరడమైనది.

యిప్పటి అభివృద్ధిబ్లాకులకు అనుకుని ఉండేటట్లుగా యీ క్రొత్త బ్లాకులకు స్థలం నిర్ణయించాలనీ శిక్షణ కేంద్రాలకు చుట్టుప్రక్కలవాటిని యేర్పరచడం అవాంఛనీయమనీ, షెడ్యూల్డుజాతులూ, వెనుకబడిన కులాలవారి ప్రత్యేకావసరాలను దృష్టిలో పెట్టుకోవడం అవసరమనీకూడా రాష్ట్రప్రభుత్వాలకుసలహా యివ్వడమయినది. గ్రామదానగ్రామాలుగల ప్రాంతాలకూ, ఇతోధిక వ్యవసాయాభివృద్ధి సాధనకుఅన్నిహంగులూగల ప్రాంతాలకూప్రాధాన్యం చూపవలసిందని కూడా రాష్ట్రప్రభుత్వాలకు సూచించారు.

రెండు కమ్యూనిస్టు బోటుల మునక?

జాతీయ చైనా బోటులతో సమరంలో

తైపే, ఆగస్టు 25

క్విమోయ్ సమీపంలో జరిగిన సమరంలో కమ్యూనిస్టుచైనా బోట్లు రెండు మునిగిపోయినవని జాతీయ చైనామిలటరీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పేర్కొన్నారు.

క్విమోయ్ దీవినుండి ఫార్మోజాకు గాయపడిన సైనికుల్ని కొనిపోతున్న బోట్లను కమ్యూనిస్టుచైనా బోట్లుఎదుర్కొనగా ఆ సమరంలో కమ్యూనిస్టు చైనా బోట్లు రెండు మునిగిపోయినవని ఆ ప్రతినిధి అన్నారు.

కమ్యూనిస్టుచైనా నేడు మూడున్నర గంటలపాటు శాల్పులు సాగించినదని ఆ ప్రతినిధి అన్నారు. గత రాత్రి సమరంలో క్విమోయ్ దీవిలో 200 మంది మిలటరీ మరియు సివిల్ వారుచనిపోయారని ఆ ప్రతినిధి అన్నారు.

కేరళవరద బాధితులు

శ్రీ భీమసేన సచార్ భూరివిరాళం

హైద్రాబాద్, ఆగస్టు 25

కేరళ రాష్ట్రంలో వరద బాధితులకు సహాయార్థం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ కేరళ ముఖ్యమంత్రి సహాయనిధి నిమిత్తం వెయ్యిరూపాయల చెక్కునుపంపారు.

ఈ సంవత్సరాంతానికి బొంబాయి రాష్ట్రాని కంతకూ ఒకే పిసిసి-ఏర్పాటు

హైద్రాబాదులో జరిగే ఎ. ఐ. సి. సి. సెషన్‌లో అంతిమ నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 25

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సాధారణ సమావేశం సెప్టెంబరు 1వ తేదీన జరిగి మొత్తం రాష్ట్రానికి ఒకే పి-సి-సి- ఏర్పాటుకు సంబంధించిన ముసాయిదా నిబంధనావళి ఆమోదింపబడగలదని తెలుస్తున్నది.

ఎ-ఐ-సి-సి- నిర్ణయం ప్రకారం బొంబాయి రాష్ట్రానికి ఒకే పి-సి-సి- ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం పని చేస్తున్న ఆరు పి-సి-సిల ప్రతినిధులు జూన్‌లో భావనగర్‌లో సమావేశమై ముసాయిదా నిబంధనావళిని చర్చించారు. ఈ నిబంధనావళిని విడివిడిగా ఆరు పి-సి-సిలు అంగీకరించాలి-

ఈ విషయంలో అంతిమ నిర్ణయం హైద్రాబాద్‌లో అక్టోబరులో జరిగే ఎ-ఐ-సి-సి- సెషన్‌లో తీసుకోబడుతుందనీ బొంబాయి పి-సి-సి- యీ సంవత్సరాంతానికి అస్తిత్వంలోకి రాగలదనీ తెలుస్తున్నది.

బొంబాయి రాష్ట్రంలోని ఆరు పి. సి. సి. ల లీనీకరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ డి. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తుగన్ భాయ్ ఎస్. వకీల్ కార్యదర్శి ఠాకూర్ భాయ్ దేశాయ్‌లు నేడు అహ్మదాబాదునుండి బయలుదేరి బొంబాయి చేరారు. వీరు ఆమెరికాకు వెళ్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని కలిసి మాట్లాడుతారు. అహ్మదాబాద్ కల్లోలాన్ని గురించి కూడా వీరు ముఖ్యమంత్రి చ్యవన్‌తోను ఇతర మంత్రులతోను మాట్లాడగలరని తెలుస్తున్నది.

(యు. పి. ఐ)

అకోలాలో కలరావల్ల 8 గురి మృతి

అకోలా, ఆగస్టు 25

అకోలా నగరంలో నిన్న రాత్రి నుండి నేటి మధ్యాహ్నంలోగా కలరావల్ల 8 మంది మరణించారు. ఇక్కడ కలరా వ్యాధి 29 మందికి సోకింది

సన్నకారు రైతుల సౌకర్యానికై ఏర్పాటు

ఉత్తర ప్రదేశ్‌లో పి.ఎస్.పి. సత్యాగ్రహం

జాతీయ కార్యవర్గం అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయకార్యవర్గ మూడు రోజుల సమావేశం నేడిక్కడ సమాప్తమయినది. హామీ పథకాల ప్రజలకు సత్వర సహాయం చేసేటట్లు సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి పార్టీ ఉత్తర ప్రదేశ్ శాఖకు సమావేశపు అనుమతినిచ్చినది. అయితే ఆ సత్యాగ్రహం అశాంతికి కారణం కారాదని కార్యవర్గం పేర్కొన్నది.

దేశంలోనిపార్టీ సభ్యులంతావారివారి సమయంలోనున్న కేరళలోని పార్టీకి సాధ్యమైనంత సహాయం చేయాలని విజ్ఞప్తిచేస్తూ కార్యవర్గం మరో తీర్మానం చేసింది.

కేరళలో తలెత్తిన అసాధారణ పరిస్థితులలోకూడ పి-ఎస్-పి కార్యకర్తలు దృఢంగా నిలబడి ఉన్నారని కార్యవర్గం పేర్కొన్నది.

కేంద్రాహారశాఖ డిప్యూటీ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగా అంటే 1959 మార్చి ఆఖరులోగా-- 4400 మీడియం తరగతి సహకార పరపతి సంఘాలు దేశంలో ఏర్పాటు చేయబడుతాయని కేంద్రప్రభుత్వాహార వ్యవసాయ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ నేడు లోకసభలో వెల్లడించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఈ మీడియంసైజుసహకార పరపతి సంఘాలు 10400 వరకూ స్థాపించాలని టార్గెట్ నిర్ణయించబడింది.

నేడు లోకసభలో శ్రీ సంగన్న వేసిన ఒకప్రశ్నకు జవాబిస్తూ శ్రీ థామస్ ఈసహకార పరపతిసంఘాల ద్వారా 1956-57లో 65 కోట్లుగ్రామస్తులకు సహాయం లభించిందన్నారు. 1957-58 లో ఈ పరపతి సంఘాలు 100 కోట్ల రూపాయలను పంపిణీ చేశాయి.

సన్నకారు రైతులకు యెక్కువ సౌకర్యప్రదంగా ఉండేందుకు యీ మీడియంసైజు సహకార పరపతిసంఘములు ఉద్దేశించబడినాయనీ, అస్తిని కుదువపెట్టడంవల్లనే శాకుండా పంటను సెక్యూరిటీగా ఉంచి సహాయం పొందడానికి అవకాశం కల్పించబడిందనీ శ్రీ థామస్ వివరించారు.

(యు పి.ఐ)

ఎ. ఐ. టి. యు. సి. అధీనంలో 14 లక్షల మంది కార్మికులు

హైద్రాబాద్, ఆగస్టు 25

కమ్యూనిస్టులు నాయకత్వాన నడిచే ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు 14 లక్షలకు పైగా సభ్యత్వం ఉందట. దేశంలోని 18 రాష్ట్రాల్లో రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1427 ట్రేడ్ యూనియన్లు యీ ఎ. ఐ. టి. యు. సి అధ్వర్యాన నడుస్తున్నాయట కూడా.

ఈ మధ్య జరిగిన 16 వ కార్మిక మహాసభలో ప్రభుత్వానికి నాల్గు కేంద్ర కార్మిక సంస్థలకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఎ. ఐ. టి. యు. సి. కేంద్ర ప్రభుత్వానికి ఇతర ట్రేడ్ యూనియన్లకు అందజేసిన ఒక వార్షిక నివేదికలో పై సమాచారం పేర్కొనబడింది.

ఎ. ఐ. టి యు సి. సభ్యత్వంలో ప్రథమ స్థానం కేరళది – కేరళలో 274114 మంది కార్మికులు సభ్యులుగా ఉన్నారట; తర్వాత స్థానం బొంబాయిది- 239703 సభ్యత్వం. మూడో స్థానం మద్రాసు రాష్ట్రం- 244888 సభ్యత్వం. పశ్చిమ బెంగాల్ లో 213481 మంది సభ్యత్వం ఉంది. ఇక ఆంధ్ర ప్రదేశ్ సభ్యత్వం 84481.

ట్రేడ్ యూనియన్లు అందజేసే యీ సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు పరిశీలించి వాస్తవ లెక్కలు తేల్చేందుకు యీ పద్ధతి అమలు పరించబడుతున్నది. (యు. పి. ఐ)

ఎండమావుల వంటి కమ్యూనిస్టు పాలన

కేరళలో ప్రజలకు ఏర్పడినఅభిప్రాయాన్నిగూర్చి శ్రీ దామోదర మీనన్

మద్రాసు, ఆగస్టు 25

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె.ఎ. దామోదర మీనన్ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ తాను కేరళలో రాష్ట్రపతి పాలనను కోరడంలేదనీ అసలక్కడ కమ్యూనిస్టు పార్టీ తమ బలంకోసం ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని పరాజితం చేయడంకోసం ఏ పద్ధతుల్ని అవలంబిస్తున్నదో గమనించవలసిందని కోరుతున్నానని అన్నారు.

గత పదహారునెలల కమ్యూనిస్టు పాలనవల్ల ప్రజలు కమ్యూనిస్టుపార్టీ మునుపు ప్రకటించినట్లుగా నడవడం లేదనీ అహింసా విధానానికి కట్టుబడి ఉంటామన్న ప్రకటన మోసగింపేనని తెలుసుకున్నారని శ్రీ దామోదర మీనన్ అన్నారు. కేరళలో విద్యాధికులు, మేధావులూ కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగాలేరనీ కమ్యూనిస్టుపార్టీ మీది ఆశలన్నీ ఎండమావుల క్రింద తయారైనట్లు వాళ్ళు గుర్తించారనీ శ్రీ మీనన్ పేర్కొన్నారు.

ఇప్పుడు కేరళలో ఎన్నికలు జరిపితే కమ్యూనిస్టులు అధికారంలోకి రాజాలరనీ "కమ్యూనిస్టులు ప్రమాదకారులు" అని ప్రజల్లో నమ్మకమైన భావం ఏర్పడిందనీకూడా కేరళ పి. సి. సి. అధ్యక్షుడు అన్నారు.

కమ్యూనిస్టు ప్రభుత్వము, పార్టీ వారు ఎంత రెచ్చగొడుతూ ప్రవర్తించినా కేరళలో కాంగ్రెసువారు మాత్రం అహింసాయుతంగానే వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు కేరళలో కాంగ్రెసు బాధ్యతాయుత ప్రతిపక్షంగా ప్రజలకు తమ హక్కులను గురించి తెలుపుతూ వారికి విజ్ఞానాన్ని కల్పిస్తూ వారిలో ధైర్యాన్ని కల్పిస్తున్నదనీ ప్రజాభిప్రాయాన్ని సరిగా పేళరించితే ఆప్రజాభిప్రాయమే కమ్యూనిస్టుల బాధ్యతారహిత ప్రవర్తనలను నిరోధించగలదిగా తయారవుతాగలదనీ శ్రీ దామోదర మీనన్ అన్నారు.

ఇటీవలి విద్యార్థి ఉద్యమంవల్ల- సాధారణంగా కమ్యూస్టు అభిమానులుగా ఉండే విద్యార్థులుకూడా వ్యతిరేకులుగా మారారన్నది తేలుతున్నదనీ స్థానికంగా ఏర్పడిన విద్యార్థి సమస్యను కమ్యూనిస్టు ప్రభుత్వము. పార్టీ కలిసిఅణగద్రొక్కచూసినందునరాష్ట్రవ్యాప్త ఉద్యమంగా అది పరిణమించిందనీ ఆయన తెలిపారు.

కార్మిక విద్యార్థి రైతుఉద్యమాలపట్ల పోలీసులు బోర్యం కల్గించకోవనీ రాష్ట్రస్థాయిలో తాము అహింసాయుతంగా ప్రవర్తిస్తామనీ కేరళముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ కావించి ఉన్న ప్రకటన వమ్ముయినదని శ్రీ మీనన్ ఇటీవలి సంఘటనలను పేర్కొంటూ అన్నారు.

ప్రతికక్షులను అణచడానికితప్పనిసరే అవసరాలకన్నడూ కేరళకమ్యూనిస్టు ప్రభుత్వం పోలీసు బలాన్ని ఉపయోగించనిమాట నిజమే అని ఆయన తెలిపారు. (యు. పి ఐ)

బొంబాయి ప్రభుత్వ పరిపాలనపట్ల నెహ్రూ ప్రశంస

ఔరంగాబాద్ సభలో ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్‌కు అభినందనలు

బొంబాయి, ఆగస్టు 25

బొంబాయి రాష్ట్ర ప్రస్తుత పరిపాలనను అందుకు బాధ్యుడైన ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ పై భారతప్రధాని శ్రీ నెహ్రూ ప్రశంసించారు.

నిన్న ఔరంగాబాద్‌లో ఒక బహిరంగసభయందు ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ తనకు ప్రధాని హోదాలో అన్ని రాష్ట్రాల్లోని పరిపాలనను గురించి వివిధ మార్గాల ద్వారా రిపోర్టులు చేరుతుంటాయనీ వాటిని బట్టిచూస్తే బొంబాయి ప్రభుత్వపరిపాలన చాలా సమర్థవంతంగా ఉన్నట్లు తేలిందనీ ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ మంచికృషి చేస్తున్నారనీ ఆయనంటే నాకు గౌరవం కలదనీ పేర్కొన్నారు.

కార్మిక వివాదాలలో సైన్యం జోక్యం ఉండదు

కృష్ణమీనన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

కార్మిక వివాదాలలోఆర్థిక, పారిశ్రామిక అంశాలలో జోక్యం కలిగించుకొనవలదని సైనికులకు ఉత్తర్వులేయడం జరిగిందని రక్షణ మంత్రి కృష్ణమీనన్ నేడు రాజ్యసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

శాంతిభద్రతల పరిపాలనకే సైన్యం పిలువబడుతుందని డా॥ రాజ బహదూర్ గౌడ్ ప్రశ్నకు జవాబిస్తూ ఆయన తెలిపారు

బ్రిటన్ జనాభాఎంతోమనజన భ అభివృద్ధి రేటు అంతే

స్త్రీలకు విజ్ఞానంకల్గించి కుటుంబ నియంత్రణోద్యమాన్ని విజయవంతం కావించాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

"గడచిన అనేక పంచవత్సరాలుగా మన జనాభా ఏడాదికి నూటికి 1.2వంతుల చొప్పున పెరుగుతోంది. అంటే ఏడాదికి 50 లక్షల చొప్పున వృద్ధి అవుతున్నట్లన్నమాట. ఈ పెరుగుతున్న జనసంఖ్య బ్రిటన్ లేదా పశ్చిమ జర్మనీ జనాభాతో సమానం. ప్రస్తుత పరిస్థితులలో మన దేశంలో జనాభా పెరుగుదల రేటు ముమ్ముందు యింకా హెచ్చడానికి అవకాశంఉందేగానితగ్గడానికి అవకాశంలేదు- ఇప్పుడు మన జనాభా 89కోట్ల80లక్షలు: మూడేళ్లలో అనగా1960నాటికితీయబోయే సెన్సెసు లెక్కల ప్రకారం మన జనసంఖ్య 40 కోట్లకు మించిందని తేలగలదు." అని డా॥ ఎన్. చంద్రశేఖర్ ఒక రేడియోప్రసంగంలో భారతదేశ జనాభా సమస్యనుగురించి మాట్లాడుతూకొన్ని వివరాలు అందజేశారు.

మనదేశంలోజననాలరేటువెయ్యికి 40. ఈరేటు చాలా హెచ్చుగాఉందనే విషయం ముఖ్యంగా గమనించాలి. పైగా ఈరేటు గత పదిఏండ్లలో తగ్గుముఖం పట్టిన సూచనలేమీ కానరావడము లేదని కూడా ఆయన పేర్కొన్నారు.

మన మరణాలరేటుకూడా చాలా ఎక్కువగానే ఉంది మన దేశములో ప్రతి 800 మందికి ముప్పైయ్యేసి మంది మరణిస్తున్నారు యీ రేటు మాత్రం తగ్గుతోంది. ఇకపోతే శిశు మరణాలవిషయంలో సజీవంగాజన్మించిన ప్రతివెయ్యిమంది శిశువులకు 115 మంది శిశువుల చొప్పున మరణిస్తున్నారట. కాని అభివృద్ధి చెందిన దేశాల్లో ఈరేటు 20 లేక 3 కి మించటంలేదు- అయితే మనదేశంలో శిశు మరణాల రేటు కూడా క్రమంగా తగ్గుతోంది. ఇలా మరణాలరేటు తగ్గడం వలన భారతదేశంలో జనాభాసమస్యమరింత తీవ్రతరం అవుతుందనీ, శిశుమరణాల రేటు నూటికి 50 వంతులు తగ్గినట్లయితే మన జనాభా ఏడాదికి 1 కోటి వంతున పెరుగుతుందనీ ఇది చాలా భయానకమయిన పరిస్థితేఅనీ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.

"ఈ పరిస్థితుల్లో మనం ఎదుర్కొవలసిన అసలుసమస్య మన దేశంలోని మరణాల రేటును తగిస్తూనే జీవన ప్రమాణాన్ని పెంచడం ఎలాగు అన్నది. దీనిని పరిష్కరించడానికి రెండు మార్గాలున్నాయి- ఒకటి మన వ్యావసాయిక, పారిశ్రామికోత్పత్తిని బ్రహ్మాండంగా అభివృద్ధిచేసి తలసరి ఆదాయాన్ని పెంచడం, రెండు మన జనాభా పెరుగుదలను గట్టిగా అరికట్టడం. కాని ఉత్పత్తిని అభివృద్ధి చేసి కూడా జనాభాను మామూలుగా పెరగనిచ్చినట్లయితే, మన జీవన ప్రమాణం యథాస్థితిలోనే ఉంటుంది" అని డా॥ చంద్రశేఖర్ హెచ్చరించారు.

ఉత్పత్తిని ఒకవంక అభివృద్ధిచేస్తూ మరొకవంక జనాభా పెరుగుదలను తీవ్రంగా నియంత్రితం చెయ్యడంఅవసరమని ఆయన సూచించారు.

ప్రభుత్వమూ స్వచ్ఛంద సంస్థలూ, కుటుంబనియంత్రణాన్ని గూర్చి దేశవ్యాప్తంగాప్రచారంచేసిసర్వేసర్వత్రా ఇది అమలులోకి వచ్చేట్టు చూడాలంటూ డా॥ చంద్రశేఖర్ భార్యాభర్తలకు ఇద్దరు ముగ్గురు పిల్లలకంటే ఎక్కువమంది ఉండకూడదనీ, ఎక్కువమంది పిల్లల్ని కనడం దేశద్రోహమనీ, ప్రజలలో అభిప్రాయం ఏర్పడేట్టు చెయ్యాలన్నారు. కుటుంబ నియంత్రణోద్యమం సాఫీగా సాగితే, జనాభా పరిమితమై మన జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందగలవని ఆయన అన్నారు.

"ఈ ఉద్యమం ఫలప్రదం కావాలంటే, స్త్రీలకు చదువు చెప్పించడం అవశ్యకం. చదువు అంటే కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను చెప్పే చదువు కాదు. విద్యద్వారా మన స్త్రీలకు కొత్త విలువలు నేర్పాలి. మన జీవితాన్ని సుసంపన్నం చేయడంలో తాము పహించవలసిన పాత్రను గూర్చి బోధించాలి. స్త్రీలు తమ హక్కులను గుర్తించినరాడు, కోరినప్పుడు కోరినంత మందిని మాత్రమే పిల్లల్ని కనగల ఉపాయాన్నీ, విధానాన్నీ మన మహిళలు తెలుసుకోగలిగిననాడు మన కృషి దాదాపు సార్థకమైనట్లే" అని డా॥ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఋణాలకై మున్సిపాల్టీల దరఖాస్తులు

హైద్రాబాద్, ఆగస్టు 25

రు. 3 వేలకు జోగిపేట మున్సిపాలిటీ, రు. 5 వేలకు జహీరాబాదు మున్సిపాలిటీ రు 20,000కు పొన్నూరు పంచాయితీ పెట్టుకొన్న ఋణదరఖాస్తులు గజిటులో ప్రకటించబడినవి.

శాంతిసేన నిర్మాణానికిఐ.ఎన్. టి.యు.సి. పూన్కి

తాజ్ గ్లాస్ వర్క్సునుచేపట్టి నిర్వహించాల్సిందిగా ప్రభుత్వానికి కార్యవర్గం విజ్ఞప్తి

సక్కర్ నగర్, ఆగస్టు 25

కార్మికుల్లో గాంధేయాదర్శాలను ట్రేడ్ యూనియనిజం స్ఫూర్తిని ప్రచారం చేసే నిమిత్తం మూడు వేల మంది గల ఒక శాంతి సేనను నిర్మించాలని ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని అమలు జరిపే ఉద్దేశ్యంతో పనిచేసేందుకు ఒక ఉపసంఘాన్నికూడా ఏర్పాటు చేయాలని కార్యవర్గం తలపోసింది. పరిశ్రమల్లో భిన్నతత్వాలు, పరస్పర కలహాలు రేకెత్తుతున్నందున యీ దుస్థితిని నుండి కార్మికుల్ని కాపాడేందుకు ఐ ఎన్. టి. యు. సి శాంతి సేన పని చేయగలదు.

ఐ ఎన్. టి. యు. సి కార్యవర్గం 24 వ తేదీన అధ్యక్షుడు జి. సంజీవ రెడ్డి అధ్యక్షతన సమావేశమైంది ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి నర్సింగరావు, ఉపాధ్యక్షుడుఎం.ఎ.రషీద్‌లు ప్రసంగించారు.

అంతకు క్రితం రోజు ఐ. యన్. టి యు. సి. సక్కర్‌నగర్ శాఖ 4 వ వార్షిక సమావేశం ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగింది. రవాణా మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు ప్రసంగించారు.

కాంగ్రెసుఐ. ఎన్. టి. యు. సి-ల సంబంధాన్ని గుర్తించి ఆహ్మదాబాదులో జరిగిన ఆల్ ఇండియా ఐ. ఎన్. టి. యు. సి. సమావేశం తీర్మానంపట్ల సంతృప్తి వెల్లడిస్తూ రాష్ట్ర కార్యవర్గం ఉభయ సంస్థల కార్యకర్తలూ పరస్పర కృషిని నిరుపయోగం కాకుండా ఉండేటట్లు ప్రవర్తించవలసిందిగాకోరుతూ తీర్మానంచేసింది.

కార్మికుల్లో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని ప్రచారం చేసి ప్రణాళికకై ధనాన్ని చేకూర్చాల్సిందిగా అనుబంధ యూనియన్లకు సూచిస్తూ మరో తీర్మానం కావించబడింది.

హనుమంతరావు కమిటీ నివేదిక అమలువలన కలిగే లాభనష్టాలపరిశీలనకు ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ 27 వ తేదీనుండి జరుగవలసిఉన్న కార్మిక సమ్మె విరమింపబడినందుకు ఐ.ఎన్.టి.యు.సి కార్యవర్గం హర్షం ప్రకటించింది.

బొగ్గుగనుల కార్మికులు

ప్రభుత్వ పరిశ్రమలలోని కార్మికులందరినీ ఒకేవ్యవస్థక్రిందికి తేవాలని ఐ ఎన్.టి యు సి. కావిస్తున్న కృషికి పరిపాలనా యంత్రాంగంనుండి సహాయ కృషి లభించనందుకు విమర్శ కావించబడిందికూడా. ఈవిషయంలో బొగ్గుగనుల పరిశ్రమను తీర్మానంలో పేర్కొన్నారు. ఇదేసందర్భంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు ముగ్గురుసభ్యుల కమిటీని యేర్పాటు చేశారు. ఈ కమిటీ కృషి విఫలమైతే స్థానికయూనిట్లు ప్రత్యక్షచర్యకు దిగుతాయి. బొగ్గుగనుల కార్మికులలో సగం మందికి పైగా ఐ ఎన్.టి.యు.సి సంస్థకు అనుబంధించిఉన్నప్పటికీ మేనేజిమెంటు వారు కమ్యూనిస్టు, సోషలిస్టు యూనియన్‌లను ప్రోత్సహిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొనబడింది

తాజ్‌గ్లాస్ వర్క్స్

ప్రస్తుతం మూసివేయబడిన తాజ్ గ్లాస్ వర్క్సును ప్రభుత్వమే చేపట్టి నడుపాల్సిందిగా ఐ ఎన్.టి యు సి. కార్యవర్గం కోరింది బొంబాయిప్రభుత్వము ఇలాగేమూసివేయబడిన పోలాపూర్ వస్త్రపుమిల్లుల్ని చేపట్టి నడుపుతున్న విషయం ఇక్కడ పేర్కొనబడినది.

(యు.పి.ఐ)

బర్మాచే 3.3కోట్ల విలువగల భారతీయ వస్త్రాల కొనుబడి

పబ్లిక్‌లా 480 ప్రకారం ఇండియాసహకారంతో బర్మా-అమెరికాల మధ్య ఒప్పంద ఫలితం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారతప్రభుత్వ సహకారంతోఅమెరికా బర్మా ప్రభుత్వాల మధ్య నేడు కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం 2 3 కోట్లపైబడి విలువగల భారతీయ వస్త్రాలను బర్మాప్రభుత్వంకొనగలదు

అమెరికా తన 'అదనపు వ్యవసాయోత్పత్తుల్ని ఇండియాకు అమ్మడంద్వారా లభించిన 5 మిలియన్ డాలర్ల విలువగల మొత్తాన్ని భారత రూపాయి నాణాల్లో బర్మాకు అందజేస్తుంది ఈ రూపాయలను బర్మా భారతీయ వస్త్రాలను కొనడానికి వినియోగించాలి బర్మా ప్రభుత్వం అంటే విలువగల కియత్‌లను (బర్మా నాణాలు) అమెరికా ఖాయకు జమచేస్తుంది

1953లో అమెరికా– ఇండియాల మధ్యజరిగిన వ్యవసాయ వస్తువుల ఒప్పందం ప్రకారం మొత్తం 930 మిలియన్ల డాలర్లకు ఇండియా 228 మిలియన్ లడాలర్లను పొందింది మిగిలిన 72 మిలియన్ డాలర్లు విలువగల రూపాయలను అమెరికా అవసరములకై విడిగా ఉంచారు. ఇప్పటి ఒప్పందం ప్రకారం యీ విడిగా ఉంచబడిన 7మిలియన్ డాలర్ల విలువగల రూపాయల్లోంచి 5 మిలియన్ డాలర్లవిలువగల రూపాయలు వీసుకోబడ్డాయన్న మాట.

అమెరికా కాంగ్రెసు ఆమోదించిన పబ్లికులా 480 ప్రకారం అమెరికా స్థానిక కరెన్సీల్ని అంతర్జాతీయ వ్యాపారాభివృద్ధి నిమిత్తం ఉపయోగించవచ్చు. (యు-పి ఐ)

యుగోస్లేవియాకు వ్యతిరేకంగా వ్యాసాలు

కూ(గ్రేస్, ఆగస్టు 25

చైనా రాయబారి కార్యాలయం విడుదలచేసే పత్రిక యుగోస్లేవియాకు వ్యతిరేకంగా వ్యాసాల్ని ప్రచురిస్తున్నదని యుగోస్లేవియా ప్రభుత్వం పీకింగ్ ప్రభుత్వానికి విజ్ఞాపనచేసినట్లు కమ్యూనిస్టుపార్టీ పత్రిక "బోర్బా" నేడు వెల్లడించినది

రష్యాభాషలో ప్రచురించబడే ఈ పత్రికలో యుగోస్లేవియాపైన దాని అధ్యక్షుడు టిటోపైనా తీవ్రమైనవిమర్శలున్నవి.

చెన్నరాష్ట్రంలో జులైలో కంపెనీ శాసనం వ్యవహారాలు

మద్రాసు, ఆగస్టు 25

చెన్న రాష్ట్రంలో 1958 జులై నెలలో వాటాధనంతో ఏడుప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను కొత్తగా స్థాపించారు. వాటికి మొత్తం అనుమతించిన మూలధనం రు. 14 లక్షల 95 వేలు వీటిలో రెండు కంపెనీలను మేనేజింగ్ డైరెక్టర్లూ, మిగిలిన అయిదు కంపెనీలను డైరెక్టర్లూ నిర్వహిస్తారు.

అదే నెలలో చెన్నరాష్ట్రంలో ఒక విదేశ వ్యాపారసంస్థ వ్యాపారం పారంభించింది.

సమీక్షాకాలంలో, ఎనిమిది కంపెనీలు లిక్విడేట్ అయ్యాయి, మరో నాలుగు కంపెనీలు పూర్తిగా రద్దయ్యాయి. న్యాయస్థానం అనుమతితో రెండు కంపెనీలు కేరళనుంచి చెన్నరాష్ట్రానికి బదిలీ అయ్యాయి కేంద్రప్రభుత్వ అనుమతితో మరోకంపెనీ పేరుమార్చుకుంది.

సమీక్షాకాలంలో కంపెనీలు చెల్లించిన మూలధనం 16 లక్షల 89 వేల రూ. లు పెరిగింది. అందులో పబ్లిక్ కంపెనీలది మొత్తం 10 లక్షల 64వేల రూ లు ఆరు కంపెనీలు తమకై అనుమతివున్న వాటాధనాన్ని పెంచుకున్నాయి. ఆ మొత్తం పెరుగుదల 140 లక్షల రూ. లు.

ఒక కంపెనీ లిక్విడేటర్ పై భారత కంపెనీల చట్టం (1913)లో 207-8, 244 నిబంధనల మేరకు మోపబడిన వాలుగు కేసులను విచారించి న్యాయస్థానం తీర్పు యిచ్చింది. ఆయనకు జరిమానాలు విధించింది. భారత కంపెనీలచట్టం (1913)లో 76,131 నిబంధనల క్రింద రెండు కంపెనీలపై కేసులు పెట్టారు. ఆ కంపెనీల ఆఫీసర్లను న్యాయస్థానాలలో విచారిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ కన్వెన్షన్

సెప్టెంబర్ 12 నుండి 14 వరకు

హైదరాబాద్, ఆగస్టు 25

వచ్చేనెల 12 వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో తొలి ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్స్ కన్వెన్షన్‌కు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేయగలరు. ఈ కన్వెన్షన్ సెప్టెంబర్ 14 వరకు జరుగుతుంది. దీనికి కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి పి. తిమ్మారెడ్డి స్వాగతోపన్యాసాన్ని చేస్తారు. ప్రధాన వ్యవసాయ విషయాలపై విద్వద్గోష్ఠులు జరుగుతాయి.

6 వ సంయుక్త వారము

ఓ. పి. నయ్యర్,

శాస్త్రీయమైన సంగీతముతో

మిత్ర ప్రొడక్షన్స్

ప్రేమ కన్

తా॥ మధుబాల, జీవన్, భారత్‌భూషణ్, ధుమల్, నిషి, కాము.

దర్శకత్వం: బి. మిత్రా.

అశోక్ & లిబర్టి

హైదరాబాద్.

మనోహర్ సికింద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(విజయ రిలీజ్)

(Trupix)

విళంబి సం॥ నిజశ్రావణ శుద్ధ ద్వాదశి
ఉ 9-17 ఉ పా రా 10-5
ఉ రా వ 7-15 వరకు
రా వ 2-17 మొ: 3-58 వరకు
(శాలివాహన శకము: 4-6-1880)
1958 ఆగస్టు 26 మంగళవారము.

ఔషధములఆవశ్యకత

నామస్మరణకును ఆశ్రయము లభించిన వారికి ఔషధముల ఆవశ్యకత యుండదని బాపూ ఎన్నియోసార్లు చెప్పియున్నారు. "జ్యాసి శ్రీరామనామ్ తయాఔషధాచేఁ కాయకామ్" అని రామదాసుగారి వాక్యముకూడ కలదు. కాని వారును ఔషధములుపుచ్చుకొనిరి. నేనునుపుచ్చుకొంటిని. అయినను శరీరమునకు మనస్సునకు కూడ నామమునకు మించిన మందు లేదని వారివిశ్వాసము.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 26

మంగళ వారము

ప్రపంచ శాంతి

క్షణములో అసంఖ్యాక ప్రజానీకమును భస్మీభూతము చేయగల మారణాయుధాలు ఉత్పత్తి యగుచున్న యీ కాలమున, మరొక ప్రపంచ యుద్ధమే తటస్థించినచో, యేమి జరుగగలదో, ఊహించుట కష్టముగాదు. అందుచేత, యీ ప్రమాదము నుండి ప్రపంచమును రక్షించుటకు యీ నాడు శాంతిప్రియులందరును కృషి చేయుచున్నారు. అప్పుడప్పుడు అక్కడక్కడ సంభవించుచున్న సంఘర్షణలు మరొక ప్రపంచ యుద్ధానికి కారణభూతము కాగలవేమో నను భయ సందేహాలు మానవాళికి పదేపదే కలుగుచున్నవి. ఈ భయ సందేహాల నివారణకు, ప్రపంచ కల్యాణమునకు, యుద్ధాలు నివారింపబడి, పంచశీల సిద్ధాంతమునకు అనుగుణముగా సమస్యలు పరిష్కారము కావలెనని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పదే పదే ఉద్ఘాటించుచున్నారు.

ఈ మధ్యమధ్యప్రాచ్యములో ఒక అగ్నిపర్వతము బ్రద్దలైనది. ఈరాత్రి లో సైనిక విప్లవ ఫలితముగా నూతన ప్రభుత్వము, జోర్డాన్ లెబనాన్ దేశాలలో ఇంగ్లండు అమెరికా సైన్యాల ప్రవేశము మధ్యప్రాచ్యమును యుద్ధపు సుడిగుండములో దింపి మరొక ప్రపంచ సంగ్రామమునకు కారణభూత మగునేమోయను ఆందోళన కలుగజేసినవి. కాని ప్రస్తుతము యీ ఆందోళనకు అవకాశము లేకపోవుట శుభ సూచకము ఎందుకనగా ఐక్యరాజ్య సమితిలో అరబ్ రాజ్యాలు ఏక కంఠముతో మధ్యప్రాచ్య సమస్యల పరిష్కారము కొరకు ప్రవేశపెట్టిన తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడి, యీ సమస్యల పరిష్కారమును అన్వేషించు బాధ్యత ఐక్యరాజ్య సమితి ప్రధానకార్యదర్శికి అప్పగించ బడినది. ఇందువలన తాత్కాలికముగా యుద్ధప్రమాదము నివారింపబడి, ప్రపంచశాంతికి అనుకూలమైన వాతావరణము యేర్పడినది.

అరబ్ రాజ్యాలు మధ్యప్రాచ్య సమస్యలనుగూర్చి ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానము ఒక రాజ్యముమరొక రాజ్యముపై దురాక్రమణచేయరాదనియు, ఒక రాజ్యము యొక్క ఆంతరంగిక వ్యవహారాలలో మరొక రాజ్యము యొక్క జోక్యము ఉండరాదనియు, మొదలైన ప్రధాన సూత్రములు కొన్ని ఆమోదించబడినవి. ఈ సూత్రములను పరిశీలించినప్పుడు, ఇందులో పంచశీల సిద్ధాంతములు ఇమిడియున్నవని స్పష్టము కాగలదు. భారత విదేశాంగనీతికి, భారత ప్రధాని శ్రీజవహర్‌లాల్ నెహ్రూ విధానాలకు యీ తీర్మానము ఒక మంచి విజయమని నిస్సందేహముగా చెప్పవచ్చును.

మధ్యప్రాచ్యములో యీ విధముగా ఒక సుహృద్భావపూరితమైన వాతావరణము యేర్పడిన సందర్భముననే జరిగిన మరి రెండు సంఘటనలు గమనించదగియున్నది. ఇందులో మొదటిది అణుఆయుధప్రయోగపరీక్షలను తాత్కాలికముగా ఆపుదల చేయుచు ఇంగ్లండు అమెరికాలు చేసిన ప్రకటన. ఈ ప్రకటన కొంత ఆలస్యముగ జరిగినప్పటికిని ప్రపంచములోని శాంతి ప్రియులందరి హర్షామోదములకు పాత్రమైనది. ఇంచుమించుగా, యీ ప్రకటనలపై మరొక ప్రకటన జరిగినది. ఈ రెండవప్రకటన ప్రకారము ఇంగ్లండు అమెరికా ఫ్రాంసులు అగ్రరాజ్య సమావేశము జరుగవలెననుప్రతిపాదనగావించి అందుకొరకు రాయబారుల స్థాయిలో సంప్రదింపులు ప్రారంభము కావలెనని మాస్కోప్రభుత్వమునకుసూచించినవి. మొత్తముమీద యీ విధముగా యీ వారము, ప్రపంచ రాజకీయాలలో విశ్వశాంతికి అనుగుణమైన పరిణామము కనుపించుచున్నది. ఈ అణుశక్తి యుగమున యుద్ధమువలన కలుగగల సంక్షోభము, భీభత్సము, మారణహోమములు అపారమైనవి. యుద్ధాలు యీ నాడు అభిలషణీయము కాజాలవు, ప్రపంచములోని వివిధరాజ్యాలు ఆధునిక విజ్ఞానవ్యాప్తి ఫలితముగా సన్నిహిత మగుచున్నవి. ఈ సాన్నిహిత్యము వసుధైకప్రభుత్వస్థాపనకు తోడ్పడవలసియుండును. ప్రపంచశాంతికి ఆదర్శముగా ఐక్య రాజ్యసమితి ఇందుకొరకు కృషిచేయవలసిన తరుణము ఆసన్నమైనది.

చిన్నకారుల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 25

వచ్చే 12 నెలల్లో ఒక్కొక్క కంపెనీ విదేశీద్రవ్యం తక్కువగా ఖర్చు అయ్యే ఒక్కొక్క రకం కారును ఉత్పత్తి చేయాలని ఉత్పత్తిదారుల్ని ఇటీవల నిశ్చయించినట్లుపరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్ షా, రాజ్యసభలో శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

విదేశీ ద్రవ్యం కొరతవల్ల 1957 జనవరినుంచి మోటారు కార్ల విడిభాగాల దిగుమతిపరిమితం చేయబడిందనీ అందువల్ల దేశంలో కార్లకు కొరత ఏర్పడిందనీ మంత్రి అన్నారు. చిన్నకారుల – 14 అశ్వశక్తి వరకు – ఉత్పత్తికి సంబంధించిన యీక్రింది వివరాలను శ్రీ షా తెలియజేశారు:- 1955—7317 కార్లు, 1956-10,571 కార్లు, 1957-9,756 కార్లు, 1958-2,855 కార్లు - (జనవరి - జూన్) -

జోర్డాన్‌లో తుపాకులతో పరిపాలన

"మాన్చెస్టర్ గార్డియన్" విలేఖరి ఒప్పుకోలు

లండన్, ఆగస్టు 25

"మాన్చెస్టర్ గార్డియన్" విలేఖరి మోరిస్, బ్రిటిష్ సేనలు జోర్డాన్ ఆక్రమించుకొన్న ఫలితంగా అక్కడ యేర్పడిన పరిస్థితిని వివరిస్తూ ఇలా వ్రాశాడు: "జోర్డాన్ నేడు టామీ గన్స్ సహాయంతో పరిపాలించబడుతున్నది. ఆయుధాల బలం, రహస్య పోలీసుల సహాయంతో ప్రభుత్వం నడుస్తున్నది". మోరిస్ తాను పంపిన వార్తలో ఇంకా యిలా తెలియజేశాడు. "బ్రిటిష్ పారచూట్ సైనికదళాలు అమన్‌లో దిగే సమయానికి విప్లవం యేతథాస్థాయినా వచ్చే పరిస్థితిలో దేశం ఉన్నది. స్వేచ్ఛతో కూడిన జన వాక్యం తీసుకొనబడినట్లయితే నూటికి 70 లేక 80 మంది రిపబ్లిక్ కావాలన్న అభిప్రాయాన్నే వెల్లడిస్తారని ఆ ప్రాంతానికి కొత్తగా వెళ్ళిన వారికి గూడా అవగతమవుతుంది".

"నేడు అమన్ రహస్య పోలీసులతో నిండిఉన్నది. 'మామూలు ప్రజలకంటే రహస్య పోలీసులే నగరంలో యెక్కువగా ఉన్నారు'అని ఒక నగరవాసి అన్నాడు దేశభక్తుల ఇండ్లపైన నిరంతరం దాడులు జరుగుతున్నాయనీ, సమాచారాన్ని తెలుసుకొనేందుకు ఆ దేశభక్తులు చిత్ర హింసలకు గురిచేయబడుతున్నారనీ మోరిస్ వ్రాశాడు.

"న్యాయం విప్లవకారుల పక్షాన్నే ఉన్నదనీ, ప్రజాభిప్రాయం ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా తయారయిందనీ ప్రతివారికీ స్పష్టంగా తెలుస్తుంది", అంటూ మోరిస్ వ్రాశాడు. (టాస్).

ఎగుమతి అవాంతరాల భీమా సంస్థ

ఇప్పటివరకూ 6.25 కోట్ల రూపాయల వ్యాపారం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

ఎగుమతుల భీమా సంస్థ యిప్పటి వరకూ 6.25 కోట్ల రూ. ల వ్యాపారాన్ని చేసింది. ముఖ్యంగా చిన్నరకం మధ్య రకం ఎగుమతి వ్యాపారులకు యీ సంస్థ పాలసీలను జారీచేసింది. ఎగుమతుల పెంపుదలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన యీ సంస్థ 1957 అక్టోబరు మధ్యనుంచి వ్యాపారాన్ని మొదలెట్టింది. భారతదేశంనుంచి విదేశాలకు అరువు పద్ధతిపై ఎగుమతిఅయ్యే సరుకుల విషయంలో సంభవించే నష్టాలకు, యీ సంస్థ పూచీ పడుతుంది.

విదేశాలలోని యీ సరుకుల కొనుగోలుదార్లు దివాళా తీసినా, వాయిదా తేదీ దాటిన తర్వాత ఆరు నెలలలోగా డబ్బు చెల్లించక పోయినా, కొనుగోలుదారు దేశంనుంచి భారతదేశానికి సొమ్ము బట్వాడాలో యిబ్బందులేర్పడినా, యుద్ధం. అంతర్యుద్ధాల వల్ల యీ సరుకులకు యిబ్బందులొచ్చినా, వాటికి యీ సంస్థ పూచీ పడుతుంది.

కొనుగోలుదారు దివాళా తీసిన సందర్భంలోను గడువు తేదీ దాటిన ఆరు నెలలలోగా డబ్బు చెల్లించని సందర్భంలోను నూటికి 80 వంతుల వరకూ, యితర విషయాలలో నూటికి 85 వంతులవరకూ యీ సంస్థ బాధ్యత వహించగలదు. పరిహారాన్ని కోరుతూ యిప్పటివరకూ ఒక్క లైయిము దరఖాస్తు మాత్రం వచ్చింది.

గంటికొండ ప్రాజెక్టు నిర్మాణం

త్వరలో చేపట్టాలని అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 25

బి. శ్రీరామమూర్తి ఎమ్-ఎల్-ఎ నిన్న ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావును కలసి త్వరలో గంటికొండ ప్రాజెక్టును నిర్మించవలెనని అభ్యర్థించారు. ఈ ప్రాజెక్టు విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకాలో గోస్తనీ నదిపై నిర్మింపబడవలసి ఉన్నది.

గంటికొండ రిజర్వాయర్ నిర్మాణంవల్ల దాదాపు మూడు తాలూకాలకు సేద్యపునీరు లభించగలదని విశాఖపట్టణానికి గూడా దీనినుండి నీరును తీసుకొనవచ్చునని తెలుపబడుచున్నది.

బొంబాయిలో ఈఏటి అధిక వర్షాలు

గత 113 సంవత్సరాల్లో కంటె ఎక్కువ

బొంబాయి, ఆగస్టు 25

గత 113 సంవత్సరాలలో ఎన్నడూ ఏనెలలోనూ పడనివర్షం ఈ ఆగస్టు నెలలో పడింది. ఇప్పటికే 38.6 అంగుళాల వర్షం కురిసింది. 1845లో ఆగస్టు నెలలో 36.56 అంగుళాల వర్షం పడి ఉంది. ఈసంవత్సరం యిప్పటికి 105.2 అంగుళాల వర్షం పడింది.

విద్యార్థులకు రాజకీయ పార్టీలతో ప్రమేయంకూడదు

ఈ విషయమై ఒప్పందానికి రావడానికి శాసన సభలోని అన్నిపార్టీల నాయకులనూ ముఖ్య మంత్రి సమావేశపర్చాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 25

విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల మేనేజిమెంటులు పార్టీ రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోకుండా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోడానికిదోహదంచేసేనిమిత్తం రాష్ట్రాల ముఖ్య మంత్రులు శాసన సభలోని వివిధ పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి, (ఎం. ఎల్. సి.) సూచించారు.

మద్రాసులో రాష్ట్రశాసనసభలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులూ ఈ విధమైన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నారు.

ప్రధాని నెహ్రూ కేంద్ర మంత్రి హుమయూన్ 'కబీర్' కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్‌లకు శ్రీసుబ్బశాస్త్రి మెమోరాండంను పంపుతూ ఈ విషయాన్ని అభ్యర్థించగా వారు ఆయన సూచనను ప్రశంసిస్తూ లేఖలు వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి వచ్చే సమావేశంలో శ్రీ సుబ్బశాస్త్రి ఈ అంశాన్ని ప్రతిపాదిస్తారు.

(ఎ. ఎన్. ఎస్.)

.....

ప్రపంచ రబ్బరు ఉత్పత్తిలో తరుగుదల, వాడకంలోపెరుగుదల

వాషింగ్టన్, ఆగస్టు 25

జూన్ మాసంలో ప్రపంచంలో ఉత్పత్తిఅయిన నేచురల్ రబ్బర్ 1,40,000 టన్నులు అంటే 1957 జూన్‌లో ఉత్పత్తిఅయినదానికంటే 5,000 టన్నులు తక్కువ అని అమెరికా వాణిజ్యశాఖ ప్రకటించింది.

1957 జూన్‌లో ప్రపంచంలోవాడకమైన 1,60,000 టన్నుల రబ్బరు కంటే ఈ ఏడు జూన్‌లో వాడకం జరిగిన నేచురల్ రబ్బరు 7,500 టన్నులు హెచ్చుగా ఉందని ఆశాఖ తెలియచేసింది.

ఈఏడాది మొదటి ఆరుమాసాల్లో నేచురల్ రబ్బరు ఉత్పత్తి 8,05,000 టన్నులనీ, క్రిందటి సంవత్సరం ఇదే కాలంలోనూ 8,80000 టన్నుల రబ్బరు ఉత్పత్తి అయిందనీ, ప్రపంచములో రబ్బరు ఖర్చు ఈ సంవత్సరం మొదటి ఆరుమాసాలలో 9,50,000 టన్నులనీ, గత సంవత్సరం ఇదే సమయంలో 9.67,500 టన్నులు ఖర్చు అయిందనీ తెలియజేశారు.

ఈసంవత్సరం మొదటి ఆరునెలల్లో రష్యా, కమ్యూనిస్టుచైనా దిగుమతులు మొత్తం 1,66,250 టన్నులు అయిందనీ. 1957 జనవరి మొదలు జూన్ వరకూ గల కాలంలో 98,3000 టన్నులు మాత్రమే అయిందనీ అన్నారు ఈ మొత్తాలుకూడాప్రపంచ మొత్తంలో ఉన్నది.

ఈ సంవత్సరం మొదటి 6 నెలలలో కృత్రిమ రబ్బరు ఉత్పత్తి 5,65,000 టన్నులు, వాడకం 5,82,500 టన్నులనీ, క్రిందటిఏడాది ఇదే సమయంలో ఉత్పత్తి 6,04,900 టన్నులు, వాడకం 6,32,000 టన్నులనీ తెలియజేశారు

ఈకృత్రిమ రబ్బరు అంచనాలలో కమ్యూనిస్టు రాజ్యాల లెక్కలు తెలియకపోవడంచేత అవి చేర్చబడలేదు.

వరంగల్ లోఇంజనీరింగ్ కళాశాల స్థాపన

ఎట్టి అవరోధాలూ లేవు

హైదరాబాద్, ఆగస్టు 25

వరంగల్ లో ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పడానికిగల అవరోధాలన్నిటినీ తొలగించడానికి తగు ప్రయత్నాలు జరుగుతున్నవి.

ఈ అంశం మళ్ళీ కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ దృష్టికి తేబడింది కూడ. కొత్తఇంజనీరింగ్ కళాశాలల్ని స్థాపించే ప్రతిపాదనలు ప్లానింగు కమీషన్ ముందున్నవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ముందుగా కేటాయించిన మొత్తానికి మించిన ఖర్చుతో కొత్త ఇంజనీరింగు కళాశాలలు లేక డిప్లొమా సంస్థల్ని స్థాపించే పథకాన్ని ప్రభుత్వం ఆమోదించేముందు ప్లానింగు కమీషన్ ఆమోదించవలసి ఉంది.

అయితే శ్రీ మధుసూదనరావు, (ఎం-పి-)తో సహా వెళ్ళి కేంద్రమంత్రి శ్రీ కబీర్‌ను కలసిన శ్రీ హరిశ్చంద్ర పాడా, ఎం- పి- చెప్పినదాన్నిబట్టి వరంగల్ లో ఇంజనీరింగు కళాశాల స్థాపనలో అవరోధాలు లేవు.

(ఎ.ఎన్-ఎస్)

ఫార్మోజాకు దిగాలని చైనానౌకల ప్రయత్నం?

జాతీయ చైనా ప్రకటన

తైపే(ఫార్మోజా), ఆగస్టు 25

45 కమ్యూనిస్టు చైనా నౌకలు నిన్నటుంగ్ టింగ్ దీవిలో దిగడానికి ప్రయత్నించినవనీ, జాతీయచైనాకమ్యూనౌకలు ప్రతిఘటించి వాటిని వెళ్ళగొట్టినవనీ జాతీయ చైనా రక్షణశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. చైనా నిష్టులు నేషనలిస్టుల క్విమాయ్ ద్వీపంపై నేటి ఉదయం 86,500 రౌండ్లు కాల్చినట్లు పేర్కొనబడింది. అయితే వాటివలనఎంతమంది చనిపోయారో, ఎంతనష్టం సంభవించిందో పేర్కొనబడలేదు.

కమ్యూనిస్టు మిషన్‌గన్‌లుకూడా కులింగ్‌టావై ప్రేలినట్లు రక్షణశాఖ వివరించినది.

పత్రికా రచనలో ఉన్నత సంప్రదాయాలు

పరిపోషించాలని

శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 25

ఆర్థిక, సమాచార శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాసు రిపోర్టర్స్ గిల్డు వారి "న్యూస్‌మన్" పత్రికకు ప్రారంభోత్సవం చేస్తూ పత్రికా రచనలో ఉన్నత సాంప్రదాయాల్ని పరిపోషించి భవిష్యత్ తరాల ప్రజలకు ప్రయోజనాల్ని కల్గించాలని ఉద్బోధించారు.

ప్రస్తుతం దేశంలో ఎన్నో ఉద్యమాలు నడుస్తుండగా, ప్రతివారి సంక్షేమంవారి కృషిపై ఆధారపడి ఉంటుందని కూడ మంత్రి అన్నారు.

కొంచెం టపిక పట్టాలనీ, వార్తల్ని ముందు వెనుకలు చూడకుండా పంపించరాదనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

కన్యా గురుకుల దేవీ ఆశ్రమం

హైదరాబాద్, ఆగస్టు 25

బేగంపేటలోని కన్యా గురుకుల దేవీ ఆశ్రమం తరపున ఆగస్టు 29 వ తేదీ ఉదయం 8 గంటలకు యజ్ఞం, సాయింత్రం సంఘ సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడును.





అమెరికాలో నెలకొల్పబడిన షిపింగ్ పోర్టుఅణుశక్తి యంత్రాంగం.
58 టన్నుల బరువుగల షిపింగ్‌పోర్టు రియాక్టర్.

సాంస్కృతిక రంగంలో కూడాకృషితై స్నేహలతాసంఘ నిర్ణయం

సికింద్రాబాద్, ఆగస్టు 25

స్నేహలతాసంఘ కార్యవర్గ సమావేశము నిన్నటి రోజున సికింద్రాబాద్ మార్కెటుస్కూలు ఆవరణలో జరిగింది. ఆ సమావేశానికి శ్రీ.కె.ఎస్. ప్రకాశరావు అధ్యక్షత వహించారు.

స్నేహలతా సంఘమువారు తమ ప్రధానాశయమైన సంఘ సంస్కరణతోపాటు యికముందు సాంస్కృతిక రంగంలోకూడ ప్రవేశించి కృషి సల్పడానికి పై సమావేశం నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని వెంటనే ఆచరణములోకి తేవడానికికూడ కార్యవర్గం నిశ్చయించుకుంది.

సెప్టెంబరు 6వ తేదీన శ్రీ కృష్ణాష్టమి సందర్భంలో శ్రీకృష్ణకవి- శ్రీ కాజరాధాకృష్ణశాస్త్రి- రచించిన "వెన్నముద్దలు" బాలబాలికలకుకూడ అర్థమయే భాషలో వ్రాయబడిన భాగవతగాథను ప్రచారం చేయడానికి శ్రీకృష్ణకవిని ఆరోజున యథోచితంగా సత్కరించడానికికూడా ఆ సమావేశం నిర్ణయించింది.

ఈసందర్భంలో పైసంఘ సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ కె- యస్- ప్రకాశరావు కుమారి ఆర్. అహల్యాబాయి, కుమారి టి- హైమవతి గారలు సికింద్రాబాదు-హైద్రాబాద్ లలో యింటింటికి వెళ్ళి విరివిగా భాగవత గ్రంథ ప్రచారం చేయటానికి పూనుకొన్నారు. వారితోపాటు"కృష్ణకవి"గారుకూడా ప్రచారంలో పాల్గొనడానికి అంగీకరించారు.

ఈ సత్కార్య నిర్వహణంలో సోదర ప్రజానీకం సంపూర్ణంగా తమతో సహకరిస్తుందనీ. భాగవత ప్రచారానికి తగిన దోహదమిస్తుందనీ తాము విశ్వశిస్తున్నట్లుగా పైసమావేశంలో శ్రీ ప్రకాశరావు తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

జంట నగరాలలోని ఉదారులు, తమ కార్యకలాపాలకు తగిన ప్రోత్సాహాన్ని కల్పించవలసిందిగా యీ సంఘంలో శ్రీ ప్రకాశరావుగారు అర్థిస్తున్నారు.

దేశంలో 12 చోట్ల రైల్వే వారి పిల్లలకు హాస్టల్సు

నెలకొల్పాలని కేంద్రప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

తరచు ట్రాన్సుఫర్ అయ్యే రైల్వే ఉద్యోగుల పిల్లలకు సబ్సిడీతో 12 హాస్టల్స్‌ను భారత రైల్వేలలో వివిధ స్టేషన్లలో నెలకొల్పాలని సంకల్పించబడినట్లు రైల్వేల ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ నేడు లోకసభలో శ్రీ టి. బి విఠల్ రావుప్రశ్నకుజవాబిస్తూ తెలియజేశారు

ప్రతి రైల్వేలో ఒక హాస్టల్‌ను నెలకొల్పాలనేదే తమ సంకల్పమని ఉపమంత్రి అన్నారు. సికింద్రాబాద్, పాట్నా, లక్నో, తిరుచినాపల్లి, ఓలవకోట్, అజ్మీర్ మున్నగుచోట్ల యివి నెలకొల్పబడుతాయి.

విమాన సర్వీసులు

ప్రస్తుత ఎయిర్ సర్వీసుల రూట్లను మార్చాలని ఇండియన్ ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ సంకల్పించినదని శ్రీ తంగమణి ప్రశ్నకు జవాబిస్తూ రవాణాల శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

వ్యర్థాన్ని తగ్గించడానికే ఈమార్పు అవసరమైనదని ఆయన వివరించారు. అయితే రేట్లు పెరగవన్నారు.

చంద్రగ్రహానికి రాకెట్‌ల ప్రయోగం

అమెరికాచేస్తున్నప్రయోగ ఫలితాలకై రష్యా నిరీక్షించగలదట

లండన్, ఆగస్టు 25

చంద్రగ్రహానికి రాకెట్లు ప్రయోగించడంలో అమెరికాచేస్తున్న ప్రయత్నాల ఫలితాలకై సోవియట్ యూనియన్ ఎదురుచూస్తున్నదనిసోవియటు ఎకడమిషియన్ లియోనిడ్ సెడోవ్ లండన్ న్యూస్ క్రానికల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

యునైటెడు స్టేట్సు చంద్రమండలానికి రాకెటును ప్రయోగించడంలో విఫలమైనచో రష్యా ఏమిచేయగలదు అని వేయబడినప్రశ్నకుదానికి కాలమే జవాబుచెప్పగలదన్నారు వీరు.

నాగార్జున సాగర్‌డాం నిర్మాణం

భోస్లా కమిటీ సూచించిన విధంగా జరగాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 25

శ్రీయుతులు ఎన్. చెంచు రామానాయుడు, డి వి. రమణారెడ్డి, జి.ఎల్లమందారెడ్డి, కాశిం వెంకటరెడ్డి (ఎం. ఎల్-ఏ-లు) కొల్లా వెంకయ్య,శ్రీమతి మానికొండ సూర్యావతి (ఎం-ఎల్-సి-లు) ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని శనివారంనాడు కలుసుకొని భోస్లాకమిటీ సూచించిన విధంగా నాగార్జున సాగర్ డాంను నిర్మించాలని కోరుతూ 20,000 మంది ప్రజలు సంతకాలు చేసిన ఒక పిటిషన్‌ను అందజేశారు.

ప్రాజక్టు ప్రథమ దశ మాత్రమే పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసి ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారని శాసన సభ్యులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ విషయమై భోస్లా కమిటీ సిఫార్సులన్ని అమలు జరపవలసిన ఆవశ్యకతను కేంద్రానికి నచ్చజెప్ప వలసిన అవసరాన్ని వారు ముఖ్య మంత్రికి చెప్పారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ మొదటి దశ మాత్రమే నిర్మాణం కావాలనే ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. రెండు దశలకూ కేంద్రం సమ్మతించేటట్లు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. తాను ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ సి- ఎం- త్రివేదిని కలసి చర్చించానని ముఖ్యమంత్రి అన్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికకు నిధుల్ని కేటాయించినప్పుడు ప్రస్తుత ప్రాజక్టుల్ని పూర్తిచేయడానికి లేక కొత్త ప్రాజక్టుల్ని తలపెట్టడానికి ఎంతడబ్బును కేటాయించాలనే విషయమై యిప్పటిమండే శ్రద్ధ తీసుకోవాలన్నారు. (ఎ-ఎన్-ఎస్-)

రేడియో

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)
42.02 మీటర్లు (7140 కిలోసై)

బుధవారం, ఆగస్టు 27

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ)॥ 7-00 తె-వా, 7-15 కో సత్యవతి (విజయవాడ నుండి రికా) 7-45 లలిత్ సంగీత్ (ఎ.భ), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 లాల్ గిరిజీ, తక్లా 9-00 ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
30.86 మీ (9720) కిలోసై)

మ॥ 12-30 కవ్వాలి, నాత్ (భ), 1-00 కన్నడమున కార్యక్రమము 1-30 టి.వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 1-50 తె-వా 2-00 సుగమ్‌సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రికా) 3-30 విరామ సంగీతము (భ): 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన,

405.4 మీ (740 కిలోసై)
30.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 పుస్తక సమీక్ష (మద్రాస్ నుండి రికా) 7-45 సుగమ్‌సంగీత్(భ), 8-00 ఔదార్యము నాటిక రచన: బి. రంగనాథరావు 8-30 ఢిల్లీ నుండి రికా 8-50 సుగమ్ సంగీత్ (భ). 9-00 ఆం-వా, 9-15ఉ-వా, 9-30 టి.వి.సుబ్రహ్మణ్యశాస్త్రి 10-00 ప్రకటింపబడును 10-30 వాతావరణసూచన,

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై.)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 కో సత్యవతి 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 తెహతా రాజారావు: వీణ (ఎ.భ), 1-30 సుగమ్ సంగీత్ (ఎ. భ). 1-40 హి-వా, 1-50 తె-వా, 2-00 క్లారినెట్: నిలయ విద్యాంసుడు 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రికా) ఆరోగ్యప్రసారము నిలయ విద్యాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 పుస్తక సమీక్ష మద్రాస్ నుండి రికా) 7-40 ఫిల్మ్‌గీతాలు (భ), 8-00 ఔదార్యము నాటిక (హైదరాబాదు నుండి రికా) 8-30 ఢిల్లీ నుండి రికా 8-50 శాస్త్రీయ వాద్యసంగీత్ (భ), 9-00 ఆం-వా, 9-15 కో సాధ్యవతి 10-00 ఎస్. సి. శ్రీనివాస అయ్యంగార్: వయొలిన్ (ఎ.భ), 10-30 వాతావరణ సూచన.

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

జీవితభీమా సంస్థ

న్యూఢిల్లీ, ఆగస్టు 25

జీవితభీమాసంస్థ పాలసీదార్ల క్లెయిములను, అప్పు దరఖాస్తులను పరిష్కరించడంలో కాలయాపన, యిబ్బందులు ఎక్కువైన సంగతి ప్రభుత్వానికి తెలుసాఅని శ్రీ హెచ్. యస్. ముఖర్జీ మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక ఉపమంత్రి శ్రీ కారకేశ్వరీసిన్హా సమాధానం చెపుతూ 200 జీవితభీమా కంపెనీల సంలీనం ఫలితంగా ప్రాథమిక దశలో కొద్దిపాటి యిబ్బందులుండేవనీ, ఆ యిబ్బందులు ఎక్కువైనట్లు ప్రభుత్వానికి సమాచారంలేదనీ చెప్పారు.

ఒకవేళ అట్టి యిబ్బందులుంటే వాటిని సాధ్యమైనంత త్వరలో తొలగించడానికి ప్రయత్నం జరుగుతుందని చెపుతూ యిట్టి విషయాలకు సంబంధించిన ఫిర్యాదులపై చర్యతీసుకోడానికి అధికారులను వికేంద్రీకరించడానికి జీవిత భీమా సంస్థ నిర్ణయించినదనీ అన్ని స్థాయిలలోని ఉద్యోగులకు అవసరమైన అధికారాలు వుంటాయనీ ఉపమంత్రి చెప్పారు.

జీవిత భీమాసంస్థ సిబ్బందీ ఏజెంట్లు మాదిరిగా భీమా వ్యాపారం చేయడానికి అనుమతించబడిందా అని శ్రీ దామాని అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి సమాధానం చెపుతూ, సూచరించెందెంటు హోదాకు దిగువ హోదాగల సిబ్బందికి యీ అవకాశం కల్పించబడినదనీ, ఆఫీసు వేళల తర్వాతవారు యీ వ్యాపారాన్ని చేస్తున్నందున ఆఫీసు పనికి ఏ విధమైన ఆటంకంలేదని చెప్పారు.

పురావస్తు పరిశీలన కృషి

భారత ప్రభుత్వ పురావస్తుశాఖ మ్యూజియంలు, పురాతన వస్తువుల పరిశీలన కార్యక్రమం కింద 1958 జూలై ఆఖరువరకూ దేశం మొత్తం మీద 17,776 గ్రామాలలో సర్వేజరుపబడినదనీ యిందు నిమిత్తం 1,71,589 రూపాయలు ఖర్చుఅయినదనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ సర్దార్ ఇక్బాల్ సింగ్ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కుతుబ్‌మీనార్ సంరక్షణ

1957-58వ సంవత్సరంలో ఢిల్లీలోని కుతుబ్‌మీనార్ సంరక్షణకు 7,128 రూపాయలు, పంజాబ్‌లోని పాంఖోర్ ఉద్యానవనం సంరక్షణకు 8,558.31 రూపాయలు వ్యయమైనవనీ, 1958-59లో కుతుబ్‌మీనార్‌కు 6,000 రూపాయలు, పాంఖోర్ ఉద్యానానికి 10,340 రూపాయలు ఖర్చుపెట్టడానికి తలపెట్టబడినదనీ వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ వెల్లడించారు.

భారతీయ వైజ్ఞానిక మహాసభ

భారతీయ వైజ్ఞానిక మహాసభ 46వ సమావేశం 1959 జనవరి 21 నుంచి 28వ తేదీవరకూ న్యూఢిల్లీలో జరుగుతుందని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ శ్రీమతి ఇలాపాల్ చౌదరీ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రతినిధులను పంపవలసినదిగా కోరుతూ బ్రిటన్, అమెరికా, రష్యా, స్వీడెన్, కెనడా, డెన్మార్కు, జెకోస్లావేకియా, పోలెండు, చైనా, హంగరీ, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, తూర్పు జర్మనీ, బల్గేరియా, రుమేనియా, నార్వే, యుగోస్లావియా, పాకిస్తాన్, జపాన్‌లకు ఆహ్వానాలు పంపడమైనదనికూడ శ్రీ కబీర్ వెల్లడించారు.

విశ్వవిద్యాలయాల డిగ్రీలు

విదేశాలలోని ఏయే విశ్వవిద్యాలయాలు భారతీయ విశ్వవిద్యాలయాల డిగ్రీలను గుర్తించడంలేదు అనే విషయమై సవివరమైన సమాచారం తమ వద్దలేదనీ భారతీయ విద్యార్థులు మామూలుగా ఉన్నత శిక్షణ నిమిత్తం బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ్ళుతూ ఉంటారనీ, ఆయా దేశాలన్నీ భారతదేశపు డిగ్రీలను గుర్తించాయనీ, విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి లోక్‌సభలో ఈ వేళ శ్రీమతి సుధేదా అహ్మద్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

గుమాస్తాలకు యూనివర్సిటీ డిగ్రీలు

అన్ని గుమాస్తా ఉద్యోగాలకు, కేంద్ర క్లాసు 3 సర్వీసు, రాష్ట్ర ప్రభుత్వాలలోని సబార్డినేటు సర్వీసుల్లో నాన్ క్లెరికల్ ఉద్యోగాలకు యూనివర్సిటీ డిగ్రీ అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే, అప్పర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగాలకు కేంద్ర 3 వ తరగతి (నాన్ క్లెరికల్) ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకొనే అభ్యర్థులు, ఇంటర్మీడియేటు, సీనియరు కేంబ్రిడ్జి, లేదా హయ్యర్ సెకండరీ పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలి; లేకపోతే అందుకు సమానమైన అర్హతలను కలిగినవారై ఉండాలి.

ఈ ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకొనే అభ్యర్థుల వయః పరిమితులు కూడా మార్పు చేయబడ్డాయి.

గుమాస్తా సర్వీసులలో ప్రవేశించగోరే అభ్యర్థులు 18,21 ఏళ్ళ మధ్య వయస్సు గలవారై ఉండాలి.

కేంద్ర 3 వ తరగతి, రాష్ట్ర ప్రభుత్వాలలోని సబార్డినేటు సర్వీసులలో నాన్ క్లెరికల్ ఉద్యోగాలకు (పట్టభద్రులు కూడా పోటీ చేయడానికి వీలుగా) అభ్యర్థుల వయస్సు 19,23 ఏళ్ళమధ్య ఉండాలని నిర్ణయించబడింది.

అఖిల భారత, సెంట్రల్ క్లాస్ ఒకటి సర్వీసులకు, సెంట్రల్ క్లాస్ రెండు గెజెటెడ్, నాన్ గెజెటెడ్ ఉద్యోగాలకు. రాష్ట్ర ప్రభుత్వాల క్లాసు రెండు గెజెటెడ్ ఉద్యోగాలకు, రాష్ట్ర ప్రభుత్వాల సబార్డినేట్ గెజెటెడ్ ఉద్యోగాలకు యిదివరకు వలెనే యిక ముందుకూడా డిగ్రీ అవసరం అవుతుంది.

కేంద్ర క్లాసు రెండు (నాన్ గెజెటెడ్) సబార్డినేట్ (గెజెటెడ్)ఉద్యోగాలకు దరఖాస్తు చేసే అభ్యర్థులు 20,24 ఏళ్ళ మధ్యవయస్సు గలవారై ఉండాలి. స్టేట్ క్లాసు రెండు (గెజెటెడ్) ఉద్యోగాలకు దరఖాస్తుచేసే అభ్యర్థులు 21,24 ఏళ్ళమధ్య వయస్సు గలవారై ఉండాలి

ఏ బహిరంగ పోటీ పరీక్షలోను రెండుసార్లకన్నా ఎక్కువసార్లు ఏ అభ్యర్థీ పోటీ చేయకూడదనీ కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

పబ్లిక్ సర్వీసుల కమిటి సిఫార్సులపై ప్రభుత్వం ఈ నిర్ణయాలు చేసింది.

శ్రీ వి.సి.శుక్లా, సర్దార్ ఇక్బాల్ సింగ్, శ్రీ రాంకృష్ణన్, శ్రీ డి. సి. శర్మ, డాక్టర్ సుశీల నాయర్, డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్, శ్రీమతి రేణు చక్రవర్తుల ప్రశ్నకు జవాబిస్తూ దేశీయాంగ మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీ బి.ఎన్.దాతార్ పై సమాచారం తెలియజేశారు.

వైద్యంలో ప్రి-ప్రొఫెషనల్ కోర్సుకు ఆరంభం

(స్వ.వి)

గుంటూరు, ఆగస్టు 25

ఎ.సి. కాలేజిలో, వైద్యంలో ప్రి-ప్రొఫెషనల్ కోర్సును ఆరంభించే సందర్భంలో బ్రహ్మాండమైన విద్యార్థి సమావేశం కళాశాలలో జరిగింది.

రివరెండు స్వేప్లీ, సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వైద్యంలో ప్రి ప్రొఫెషనల్ కోర్సును ఈ కళాశాలలో ఆరంభించటం చాలా సంతోషింపదగిన విషయమనీ, ఈ నాడు గ్రామీణ ప్రాంతాల్లో, ఇతర ప్రాంతాల్లోను, డాక్టర్ల కొరత విపరీతంగా కనిపిస్తున్నదనీ, కనుక అలాంటి సందర్భంలో చాలామంది డాక్టర్లుగా తర్ఫీదుగా వలసియున్నారనీఅన్నారు.

వైద్యంలో ప్రి ప్రొఫెషనల్ కోర్సులో జేరిన విద్యార్థులను గూర్చి ఉద్బోధిస్తూ, రోగాలను నయం చేయటంలో, రోగులకు చికిత్సచేయటంలో, మానవ జాతి ఆరోగ్య భాగ్యాలను కాపాడటంలో వారు మహత్తరమైన పాత్ర వహించాలనీ, వారు ఒక ఉత్తమాదర్శంతో పనిచేయాలనీ అన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ శ్రీ విలియమ్సు ఇప్పటివరకు ఈకోర్సులో 102 మంది జేరారనీ, ఒక సంవత్సరంపాటు ఏ.సి. కాలేజిలో శిక్షణ పొందిన అనంతరం, మెడికల్ కాలేజికి వారు అప్పగింపబడతారనీ అంటూ, ఈ కోర్సును ప్రారంభించటానికి గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు డి. జగన్నాథ రెడ్డి గారిని ఆహ్వానించామని, వారు అందుకు దయతో అంగీకరించి విచ్చేశారనీ అన్నారు.

పిమ్మట డాక్టరు డి. జగన్నాథరెడ్డి ప్రి ప్రొఫెషనల్ కోర్సును ప్రారంభిస్తూ, ఈ కోర్సులో జేరిన విద్యార్థులను ఈ కోర్సును గుంటూరు ఏ.సి. కాలేజిలో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ముందుగా అభినందించారు.

విద్యార్థులు యథార్థమైన విజ్ఞానాన్ని అలవరుచుకోవాలనీ, విద్యపరమావధి విజ్ఞానాన్ని— యథార్థమైన, సంపూర్ణమైన విజ్ఞానాన్ని - అందజేయటమే అనీ, ఈ రోజుల్లో ఎందరో విద్యార్థులకు చరిత్రకు సంబంధించిన ప్రధానమైన ఘట్టాలు, ప్రముఖుల పేర్లు గూడా తెలియవనీ, ఇది చాలా శోచనీయమైన స్థితి అనీ, విద్యార్థులు సరి అయిన విజ్ఞానాన్ని అలవరుచుకోవలసిన అవసరం ఉన్నదనీ, విజ్ఞానం అలవరుచుకోవాలనే ఆతత, ఆకాంక్ష ఉండాలనీ అన్నారు.

సరి అయిన ప్రవర్తన, దృఢమైన శరీరం, చక్కని అలవాట్లు సత్సంప్రదాయం- ఇవి విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలనీ వైద్య విద్యార్థుల విషయంలో వీని విషయం వేరుగా చెప్పనవసరం లేదనీ, అన్నారు.

ఇంగ్లీషు విషయం ముచ్చటిస్తూ అంతర్జాతీయ భాషగా కీర్తి ప్రతిష్ఠలను సమార్జించుకొన్న ఇంగ్లీషును ప్రతి విద్యార్థి చక్కగా నేర్చుకొని, అందులో మంచి విజ్ఞానాన్ని అలవరుచుకోవాలనీ, ఇంగ్లీషులో మంచి విజ్ఞానం అలవరుచుకోవటం వేదికల మీదకు ఎక్కి ఉపన్యాసాలు ఇవ్వటానికి గాదనీ, అందులో నిగూఢమైన అనంత విజ్ఞానాన్ని పొందటానికేనని డాక్టరు జగన్నాథరెడ్డి అన్నారు.

ఆయన ఇంకా అనేక విషయాలను గూర్చి ప్రసంగించారు.

వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

—....

శ్రీ వీరశైవ సమాజము

సికింద్రాబాద్, ఆగస్టు 25

సమాజము యొక్క మహాజన సభ ఇటీవల జరుపబడినది.

గత సంవత్సరమున జరిగిన కార్యక్రమములు ఆర్థిక పరిస్థితులను గురించి కార్యదర్శిగారు సమర్పించిన నివేదిక అంగీకరింపబడిన తర్వాత నూతన సంవత్సరమునకు ఈకార్యవర్గం ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు శ్రీ మాడపు బొంతప్ప ఉపాధ్యక్షులు మటికె రాజప్ప, కార్యదర్శి జి. బసవలింగము, సంయుక్త కార్యదర్శి శ్రీ కొనుగుర్తి వీరప్ప, కోశాధిపతి శ్రీ ముద్ద బుచ్చప్ప, తదితర కార్యవర్గ సభ్యులుఎ దుగురు.

భారతదేశంలో రోజుకు 30వేల చొప్పున గోవధ

ఈ అత్యాచారాన్ని అరికట్టాలని రామచంద్ర వీర్

హైదరాబాద్, ఆగస్టు 25

గోవధ నిషేధానికి జంటనగరాల కార్పొరేషన్‌లను రాష్ట్రప్రభుత్వాన్ని ఉద్యుక్తం చేయుటకై మొన్న 31 రోజుల నిరశనదీక్షను బూనిన స్వామి రామచంద్రవీర్ ప్రతినిధులతో మాట్లాడుతూ తమదీక్ష క్రైస్తవులకు ముస్లింలకు వ్యతిరేకమైనదిగా దురభిప్రాయపడరాదన్నారు

గోవధ నిషేధాన్ని ఆపడంవల్ల ఎక్కువ పాలు, వెన్న, నెయ్యి లభ్యం కాగలదని సూచించారు శ్రీ వీర్. మొగల్ చక్రవర్తి అక్బర్ కాలంలో గోవధ నిషేధం ఉండెను. ఆ తర్వాత ఆతని వంశీకులుగూడా అదే సాంప్రదాయాన్ని పరిపోషించారు. బ్రిటిష్ పాలనలోనే తిరిగి గోవధ పెరిగినది. ఇప్పుడు స్వతంత్ర భారతంలో రోజుకు 30 వేల ఆవుల చొప్పున వధింపబడుచున్నవి. విదేశాలలో ఆవులు కాగా పోషింపబడుచున్నవి. వీని వధ చాలా పరిమితమఅని శ్రీ వీర్ వివరించారు.

తాము 31 రోజుల నిరాహారదీక్షను కొనసాగింప దలచిన రాష్ట్రప్రభుత్వం ఒకవేళ ఈలోగానే గోహత్యానిషేధానికి తగుచర్యలు తీసుకొన నిజాయితీని ప్రకటించేప్రకటనలో తమదీక్షను ఇంకాముందుగానే వదలడం సంభవమన్నారు.

—....

కృష్ణగిరి తాలూకాలోని మూడు గ్రామాలు

మద్రాస్‌కు వదలబడవని హామీ

హైదరాబాద్, ఆగస్టు 5

అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మహాసభ ఆహ్వాన సంఘ కార్యదర్శి సి. వి. సారథి నిన్న రాష్ట్ర రెవెన్యూమంత్రి కళా వెంకటరావుగారిని కలసి ఆంధ్రప్రదేశ్‌లోనికి మార్చబడవలెనని సిఫారసు చేయబడిన కృష్ణగిరి తాలూకాలోని మూడు గ్రామాలప్రజల భయాందోళనల వెల్లడిచేశారు. ఈ మూడు గ్రామాలను మద్రాస్ రాష్ట్రానికే ఆంధ్రప్రదేశ్ వదలివేయ గలదని అక్కడ ప్రచారం జరుగుతున్నందున ఆ ప్రజలలో ఇట్టి భీకరహ స్థితి ఏర్పడినది.

రెవెన్యూ మంత్రి ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ఈ మూడు గ్రామాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోను వదలుకొనదని హామీ ఇచ్చారు.

...—

ఆసియా- ఆఫ్రికా మహిళా మహాసభ

సన్నాహ సంఘానికి భారత ప్రతినిధి

కొయిరో, ఆగస్టు 25

భారతదేశం, చైనా ప్రజారిపబ్లిక్, ఐక్య అరబ్బు రిపబ్లికు, తదితర దేశాల మహిళా ఉద్యమానికి చెందిన ప్రతినిధులు ఇక్కడ సమావేశమై 1959 నవంబరిలో జరుపనున్న ఆసియా- ఆఫ్రికా మహిళా మహాసభకు సన్నాహాలను గురించి చర్చించారు.

ఈ ప్రతినిధులు సాంఘిక, ప్రజా ఆరోగ్య, సాంస్కృతిక సమస్యలను గురించి ఆసియా, ఆఫ్రికా దేశాలలో స్త్రీల స్థితిగతులను గురించి చర్చలను జరిపారు. ఆసియా-ఆఫ్రికా మహిళా మహాసభ ఆశయాలను వివరించడానికీ, సభకు సన్నాహాలను జరుపడానికీ నిర్ణయించుకొన్నారు.

—

అణుశక్తి శాంతికాల ప్రయోజనాలు

పరిశీలనకు సెప్టెంబర్ 1 నుండి 65 దేశాల శాస్త్రజ్ఞుల పరిశీలన

జెనీవా, ఆగస్టు 25

అణుశక్తి శాంతియుత ఉపయోగాలను గురించి సెప్టెంబరు 1వ తేదీనుండి 65 దేశాల అణుశాస్త్ర వేత్తలు యిక్కడ చర్చలు జరుపుతారు.

రెండోసారి జరిగే ఆ సమావేశం 14 రోజుల పాటుంటుంది. ఆ సమావేశం అణుశక్తిని మానవ ప్రయోజనానికి వినియోగించే విషయమై యింతవరకూ ప్రపంచంలో జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తుంది.

ఈ సమావేశానికి సుమారు 2000 మంది డెలిగేట్లుంటారు. వీరుగాక 3000 మందివరకూ అధికార పరిశీలకులుంటారు.

—

ప్రధాని నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

మైసూర్, ఆగస్టు 25

మైసూరునుండి నేడు ప్రధాని నెహ్రూ ఢిల్లీకి వెళ్ళారు. మండకల్లి విమానాశ్రయంవద్ద వీరికి మైసూరు గవర్నర్ జయచామ రాజఒడయార్ ముఖ్యమంత్రి బి.డి.జత్తి కేంద్ర వ్యవసాయ డిప్యూటిమంత్రి కృష్ణప్ప ప్రముఖ అధికార అనధికారులు వీడ్కోలు ఇచ్చారు.

నేటి వార్తలు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, ఆగస్టు 25

120- కేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	54-0-0	57-0-0
సెంబర్లు కొ॥	57-0-0	61-0-0
సాంబర్లు కొ॥	66-0-0	70-0-0
మాకులు	30-8-0	41-0-0
వరంగల్ సాం॥	69-0-0	72-8-0
కందులు పెద్దవి	56-0-0	58-0-0
కందులు చిన్నవి	53-0-0	54-8-0
మినుములు	49-12-0	50-0-0
సెనగలు	50-8-0	51-8-0
నెల్లం	42-0-0	50-0-0
పెసర్లు	55-0-0	57-0-0
తెల్లజొన్నలు	40-0-0	41-8-0
పచ్చజొన్నలు		38-8-0
మిరపకాయలు	150-0-0	165-0-0
వనువు		56-0-0
పుల్లిగడ్డ కొ॥	16-8-0	22-0-0
చింతపండు కొ॥	44-0-0	55 0-0
నల్లవులువలు		38-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
బోధన్ శక్కర	(సం॥15)	105-8-0
పెద్దకందిపప్పు	75-0-0	78-0-0
చిన్నకందిపప్పు	70-0-0	74-0-0
సెనగపప్పు		64-0-0
పెసరపప్పు		85-0-0
మినుపపప్పు		66-0-0
లంకపిండి	64-0-0	65-0-0
ఆముదాలు	60-0-0	62-0-0

12 కేర్ల మణుగు

అల్లం	8-0-0	9-8-0
యెల్లిగడ్డ	10-0-0	12-0-0
పల్కు మావె		17-4-0
అలుగడ్డలు	5-2-0	5-4-0

ఈధరలు యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన నరులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం. 4890

హైదరాబాదు, ఆగస్టు 23

బంగారం	107-12-0
అశోక చీపురు	108-4-0
నవరసు	70-8-0
వెండి తు. 100 కి.	182-0-0
చిల్లర తు. 1 కి.	1-13-6

—

అమెరికాలో అలస్కా రాష్ట్రి విలీనం

నిర్ణయానికి నేడే ఎన్నికలు

జనియా (అలస్కా), ఆగస్టు 25

అలస్కా రాష్ట్రం అమెరికాలో 49వ రాష్ట్రం కావాలో, కూడదో రేపు ఓటు ద్వారా అలస్కా ప్రజలు నిర్ణయిస్తారు.

ఈ ఎన్నికలో రాష్ట్రపదవులకు వ్యక్తులు ఎన్నుకోబడుతారుకూడ.

లేఖావళి

"బస్సుల ఆవశ్యకత"

అయ్యా!

హైదరాబాదునుంచి విశాఖపట్టణానికు నిత్యమూ మూడు బస్సులు మాత్రమే ప్రస్తుతము నడుస్తున్నవి. కాని ప్రయాణీకులు మాత్రం అత్యధికంగా ఉన్నారు. అందువల్ల ప్రత్యేకంగా హైదరాబాద్ నగరం వచ్చేటప్పుడు బస్సులలో స్థలం చాలక నానా అవస్థలు పడటం జరుగుతుంది. మీదు మిక్కిలి మధ్య స్టేజీలలో అసలే బస్సులను నిలబెట్టరు కండక్టర్లు ఎక్కువ రద్దీ ఉండటంవల్ల. బస్సు ఆగమనము కొరకు ఉదయనుంచీ, అత్యవసర పనులమీద వెళ్ళే ప్రయాణీకులు, ఆతురతతో నిరీక్షిస్తుంటారు. వాళ్ళకెంతో ఆశా భంగం, కార్య విఘ్నాలు జరుగుతుంటవి. చిట్ట చివరికి ఏ రిక్షాలోనో, లారీపైనో రావటం సంభవిస్తుంది. కనుక ఆర్. టి. డి. వారువిషయాన్ని గమనించి, అదనంగా కనీసం రోజుకు రెండుబస్సులనైనా నాతరూటుపై వేయవలెనని మధ్య స్టేజీలలో తప్పకుండా బస్సులను నిలబెట్టుటకు కండక్టర్లను ఆదేశించాలనియు కోరుతున్నాను.

ఇట్లు

విశాఖపట్టణం 25-8-58 | బి. సుదర్శనరెడ్డి

కర్ఫ్యూ ధిక్కరించిన 8గురి అరెస్టు

ఆ తరువాత కర్ఫ్యూ సడలింపు

అహ్మదాబాద్, ఆగస్టు 25

నేటి ఉదయం కర్ఫ్యూను ధిక్కరించిన 8 మంది సత్యాగ్రహులు అరెస్టు చేయబడినారు. సత్యాగ్రహులకు వీడ్కోలివ్వడానికి మనెకు చౌకువద్ద జనసమూహం చేరింది. మూడు గేట్ల వద్ద సామాన్యభద్రతా దళములు నైకోనబడినవి.

ఉదయం 10 గంటలకు కర్ఫ్యూ సడలించబడింది.

—...

టర్కీ పట్టణంలో ఘోరమైన అగ్నిప్రమాదం

1000 యిండ్లు, 4000 షాపులు దగ్ధం

అంకారా: ఆగస్టు 25

గతరాత్రి పశ్చిమ టర్కీలోని చారిత్రికనగరం బర్సా అగ్నిప్రమాదంలో చాలావరకూ తగులబడి పోయింది. సుమారు 1000 యిండ్లు, 4000 షాపులు కాలిపోయినవి.

అర్ధరాత్రి అయిన తరువాత అగ్నినిర్వాపక దళంవారు మంటల్ని ఆర్పివేయడంలో కృతకృత్యులయ్యారు. అసలు నగరంలో పురాతన మసీదు కూడ కాలిపోతుందనే భయపడ్డారు. కాని చివరకు భవనం రక్షించబడింది

నేడే చూడండి.

బసంత్ పిక్చర్స్

శ్రీ రామభక్త హనుమాన్

స్క్రీన్‌ప్లే & సంభాషణలు:- శ్రీ శ్రీ.

అమర్ టాకీస్ - చిలకలగూడ.

తదుపరి మార్పు: కమల్ - హైదరాబాద్.

[Cima] పూర్ణా విడుదల.

16 వ సంయుక్త వారము

రిగల్ సెలెక్ట్

హైదరాబాద్. బొల్లారం.

నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥

జి. ఆర్. టాకీస్ -హనుమకొండ. రంజిత్ టాకీస్ -రాయ్‌చూర్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

29-8-58 (శుక్రవారము) మహత్తరమైన విడుదల.

జార్ ప్రొడక్షన్స్ వారి

24 గంటలు

తా॥ శశికళ, ప్రేమ్‌నాథ్, కె. యన్. సింగ్, మారుతి, షమ్మి నిషి తదితరులు.

దర్శకత్వం: ద్వారక కోశల. సంగీతం: బిపిన్ బాబుల్.

ఒకే పర్యాయము:

లిబర్టి & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్

CIMA రషీద్ మెహతా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకుసాటిలేని ఉత్తమకథావస్తువు ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.

సాగర్ రాజేశ్వర్

హైదరాబాదు. సికిందరాబాదు.

మరియు: మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము

ప్రభా పిక్చర్స్

ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దీపక్ ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు రామా టాకీస్ — వరంగల్.

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

(CIMA)

నేటి రాత్రి నేటి రాత్రి

వేలాది ప్రేక్షకులు అత్యద్భుతంగా పొగడుచున్న అసమాన చిత్రము.

యహూదీ

తా॥ సొహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్ హుసేన్.

నిర్మాత: సాదిక్ బి. వాచ. దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

జమ్‌ఖుద్ రాయల్ చిత్రా

హైదరాబాద్. హైదరాబాద్. సికిందరాబాద్.

జమ్‌ఖుద్ మరియు రాయల్ థియేటరులలో నేడు, రేపు మరియు 28-8-58 గురువారం వరకు సా॥ 8-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.

ఉచిత లిస్టు నిలిపివేయబడినది.

(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

హైదరాబాద్ ప్రజలకు

మరియొక అవకాశము.
మీ బాధ నివారణకొఱకు
సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

హైదరాబాదు నందు ప్రతి నెల తిరుగు ప్రయాణములో 27 వ తేదిన సా॥ 4-0 నుండి 7-30 వరకు,
28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.
షాజ్‌మహాల్ హోటల్
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591) నందు
కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.
గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘ వ్యాధుల నిర్మూలనకు
"నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

శ్రీశైల క్షేత్రంలోని దేవాలయాల పునరుద్ధరణ

విరాళాల సేకరణ ప్రారంభం

(వ్య.ని) గుంటూరు, ఆగస్టు 25

ఇదివరలో శ్రీ శైలజగద్గురు శ్రీశ్రీశ్రీవాగీశ పండితారాధ్యులవారు ఇచ్చటికివచ్చి, శ్రీశైలంలో యాత్రికుల సౌకర్యార్థం గృహనిర్మాణకార్యక్రమాలను కొనసాగించే నిమిత్తం సుమారు లక్షరూపాయల విరాళాలు సేకరించటం, శ్రీవారికి శ్రీశైలక్షేత్రోద్ధారణ సమితి సభ్యులుగా తెల్లాకులజాలయ్య ఎం.ఎల్.ఏ. దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు శ్రీ టి. రామదాసు, కె. వెంకటనారాయణ ప్రభృతులు అప్పట్లో తోడ్పడటం పాఠకులకు విదితమే.

ప్రస్తుతం శ్రీశైల క్షేత్రంలో యుగయుగాలనాడు పంచపాండవులు. శ్రీసీతారాములు, శ్రీకృష్ణదేవరాయలు మొదలగువారు నిర్మించిన దేవాలయాలు కొన్ని ఈనాడు పూర్తిగా శిథిలమై యున్నవి. వాటికి మరమ్మతుల చేయటానికి ఈనాడు మరల శ్రీశైల జీర్ణోద్ధారణ కమిటీవారు పూనుకొని అందుకు విరాళాలను సేకరించటానికి పూనుకొన్నారు.

ఈసందర్భంలో శ్రీశైలజీర్ణోద్ధారణ కమిటీ సభ్యులు శ్రీ తెల్లాకులజాలయ్య ఎం.ఎల్.ఏ. దేవాదాయధర్మాదాయ శాఖ కమీషనరు శ్రీ టి. రామదాసు, శ్రీశైల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. రాజగోపాలరాజు, ఎం. సత్యనారాయణ, వి. సుందరరావు, టి.వి. రమణయ్య ప్రభృతులు నిధి సేకరణకోసం నగరంలో పలువురు పెద్దలను దర్శిస్తున్నారు. తత్ఫలితంగా ఈక్రిందివారు అప్పుడే విరాళాలను అందజేశారు.

శ్రీసీతామహాదేవి ప్రతిష్ఠించినసహస్రలింగాలయ పునరుద్ధరణకై శ్రీవిస్సంశెట్టిరాఘవయ్య రు, 500 శ్రీ రాజేశ్వరీ ఆలయ మరమ్మతులకు శ్రీ అమరా వెంకటేశ్వర్లు రు. 1500/- కాశీ విశ్వేశ్వరాలయ మరమ్మతులకై శ్రీనంబూరి కాశీవిశ్వనాథం సోదరులు రు. 2000 విరాళాలనుఇచ్చారు.

గుంటూరు పౌరులు ఇంకను విరివిగా విరాళాలు ఇవ్వాలనీ, శ్రీ తెల్లాకుల జాలయ్య ఎం.ఎల్.ఏ. శ్రీ టి రామదాసు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు ప్రభృతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామ వార్తలు

నాందేడ్ పద్మశాలిసంఘం

నాందేడ్, ఆగస్టు 25

నాందేడ్ పద్మశాలి సమావేశము గత శుక్రవారము మార్కండేయ భజనమందిరము గంగాజాలులో జి. కె. రాజారాం (ప్రధాన కార్యదర్శి నిఖిల్‌దాబాదుజిల్లాపద్మశాలిసంఘము) అధ్యక్షతన జరిగెను. అందు కొంగసాయిలు, కట్టె లక్ష్మయ్య, చెలిమెల్ల పెంటయ్య, కూచన రాజయ్యగార్లు పద్మశాలీయుల గూర్చి మాట్లాడిరి. శ్రీ జి కె రాజారాంగారు ఐక్యము కావలెననియు, నాందేడులో ఉండు పద్మశాలీయులు దురలవాటుల మానవలెనని ఒక సంఘము యేర్పాటుచేసుకొనవలయుననియు, విద్యార్థులకు తోడ్పడవలెనని కోరిరి. పద్మమువంటి మనకులమును పాడుచేయక అన్నిరంగములలో ముందుకు రావలయునని ఉద్బోధించిరి. అందుకు సంఘము ఏర్పాటు చేయుటకు తీర్మానించి యీ క్రిందివారిని నాందేడు పద్మశాలిసంఘముగా ఏర్పాటు చేసిరి.

చెలిమిల్ల పెంటయ్య అధ్యక్షులు, కుంచన రాజయ్య కార్యదర్శి.

సభ్యులు: కట్టె లక్ష్మయ్య, మేరుగు నాగయ్య, మాదాసు నారాయణ, జిందం సిద్దిరాములు, సామివేటు బాలరాజు, చింత గంగారాం, గ్యామివేటు రాజారాం, పేరాల భీమయ్య, చేగురి రామచంద్రం.

.....

విద్యావిహారము

మహబూబ్‌నగరం, ఆగస్టు 25

ఉపాధ్యాయ వివోర సంఘము మహబూబునగరము వైపునుండి అక్టోబరు 58 నెలవులయందు ఉపాధ్యాయులకు పరంగల్లు, నాగార్జునసాగర్, అవరావతుల యొక్కవిద్యావిహారము ఏర్పాటు చేయనిర్ణయించినది. దీనిలో పాల్గొన దలచిన ఉపాధ్యాయులుప్రసిడెంట్ టీచర్స్ ఎక్స్‌కర్షన్ కమిటి లక్ష్మీమహాల్, మహబూబు నగరమునకు వ్రాయవలెను.

.....

హరిజన దేవాలయ ప్రవేశం

విశాఖపురం, ఆగస్టు 25

విశాఖపురం తాలూకా గోర్సగ్రామములోగల శ్రీ సీతారామస్వామివారి ఆలయంలోకి హరిజనులు ప్రవేశించి సమష్టి ప్రార్థనలు జరిపిరి. ఉదయము హరిజనవాడ పారిశుద్ధ్యంచేయబడెను. తరువాత స్త్రీలు ఫలపుష్పములతోను, పురుషులు తాళమేళములతోసుమారు 500 మందిగ్రామం నలుమూలలు నగర సంకీర్తనజేసి ఆలయములోకిప్రవేశించి స్వామిని సేవించిరి. అధ్యక్షులు భక్తులకు తీర్థప్రసాదములు, పాదుకలిచ్చిరి.

ఈ సందర్భంలో శ్రీబ్రెపాపయ్యగారి అధ్యక్షతను జరిగినసభలో శ్రీ సాక సూర్యచంద్రరాజుగారు ఉపన్యసిస్తూ "అధికార్లు హరిజన పురోభివృద్ధికి తగిన సహకారమివ్వకపోవుట విచారకరం. దేశపురోభివృద్ధికి కులమత భేదములు ఆటంకములు - అందుచేత అధికార్లు అనధికార్లు సాంఘిక సమానత్వంకొరకు తీవ్రకృషి జేయుట అవసరం - సమవర్తులు ముఖ్యంగా హిందూమత ధర్మకర్తలు హిందూమతములోగల విశాల భావములను అర్థంజేసుకొని పతిత జాతుల సముద్ధరణకు ప్రయత్నించవలెననిరి. రాజకీయ స్వార్థముతో పరమతస్థులు హరిజనులనాకర్షించుచున్న విషయాన్ని బాధ్యతగల హిందువులు విస్మరించరాదని హెచ్చరించిరి. హరిజనసేవక్ సంఘాలు స్వార్థరహితంగా హరిజన పురోభివృద్ధికి కృషిజేయకపోతే తరువాత విచారించవలసిన పరిస్థితులు ఏర్పడగలవనిరి.

తరువాత గోర్సహరిజనులు(ఆనందపురం) గ్రామస్థులు (సవర్ణులు) హరిజనులపై ఫోర్జరీకేసులు పెట్టి బాధిస్తున్నారని వాటినుండి రక్షించవలసినదిగా కోరిరి.

తరువాత అధ్యక్షులు శ్రీమాధవాచార్యులుగారు హరిజనులచేత కొంతసేపు భజనజేయించి, దేవాలయములోకి తరుచు వచ్చి స్వామిని సేవించి తరించవలసినదిగా సలహాయిచ్చిరి. ఈ సందర్భంలో సహకరించిన విశాఖపురం పోలీసువారిని అభినందించిరి.

జాతీయ యువజన సంఘం

బడలింగాపురము, ఆగస్టు 25

బడలింగాపురంనందు శ్రీ కేశవరావు వి.ఎల్.డబ్ల్యు మెటుపల్లిగారి అధ్యక్షతన జాతీయ యువజన సంఘము తరపున బహిరంగసభ జరిగి యీ క్రిందివారు ఎన్నుకోబడినారు.

ఎ. నర్సయ్య అధ్యక్షులు జి. లింబగిరి ఉపాధ్యక్షులు, ఎమ్ లింబగిరి సెక్రెటరి, ఎన్.భూమయ్య కోశాధిపతి మరియు సభ్యులుగా (20) మంది ఎన్నుకోబడినారు.

—...

1956 నందు తొలగించబడిన వాలంటరి ఉపాధ్యాయులు

మహబూబునగరము, ఆగస్టు 25

1956 నందు తొలగించిన వాలంటరి ఉపాధ్యాయులను తిరిగి పనిలో చేర్చుకొనుటకు తగు ప్రయత్నములు జరుగుచున్నవి కావున మహబూబునగరము జిల్లాకు సంబంధించిన వాలంటరి ఉపాధ్యాయులు 14 సెప్టెంబర్ 1958 న శ్రీ కె. అనంతరాం సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రయిమరి టీచర్స్ యూనియన్ లక్ష్మీమహాల్ మహబూబునగరములోసంప్రదించవలెను.

—

జె. వి. నర్సింగరావుగారిపర్యటన

దేవరకొండ, ఆగస్టు 25

శ్రీ జె. వి. నర్సింగరావు మంత్రిగారు నల్గొండ దౌరా చేస్తూ దేవరకొండ తాలూకాలోని కరువు ప్రాంతములందు చెర్లు, కుంటలకు నీరు రానందున గ్రామాదులప్రజలతో కలిసి మాట్లాడిరి. పెండ్లిపాకల దేవరకొండ-భీమనపల్లి ప్రాజెక్టు డిండి గ్రామాదులు ప ఇతర గ్రామాదుల ప్రజల యిబ్బందుల వీరు తెల్సుకొనిరి. రెండు సంవత్సరములనుండి దేవరకొండతాలూకా గ్రామాదులు వర్షాలు లేక పశువులకు మేత లేక అవస్థగా వుండటము వల్ల శ్రీ మంత్రిగారు చిన్న చిన్న పనులు చెర్లు, కుంటల మరమ్మతులు కరువు ఫండునుంచి ప్రభుత్వము చేయించగలదని చెప్పిరి. పశువుల పుల్లెర విషయమయి మాపు చేయాలని కోరారు.

.....

వర్ణాంతర వివాహ సన్మానసభ

విజయవాడ, ఆగస్టు 25

21-8-58 వ తేదీ సాయంకాలం 7 గంటలకు వర్ణాంతర వివాహంచేసికొనిన దంపతులు రాధ, ఆశీర్వాదములకు వింజిపేటలో స్థానిక సంఘ సభ్యులు సన్మానంచేసిరి. సభకు శ్రీ పాటిబండ్ల డేనియల్ కవిగారధ్యక్షత వహించిరి. సభకు సుమారు 150 మంది హాజరైరి శ్రీ లక్ష్మణరావుగారు ప్రారంభగీతమును పాడిరి. శ్రీ ప్రభుదాసుగారు అభినందనగేయాన్ని వినిపించిరి. వర్ణాంతర వివాహమును నిర్వహించుటలో గలకష్టనష్టములను గూర్చి ఆహ్వానసంఘం తరపున శ్రీ పేటేటిజోసఫ్ గారు నివేదించిరి, నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శ్రీఏటుకూరి బలరామమూర్తి, కోనాడసూర్యప్రకాశరావు, గోరా, లవణం, కంభంపాటి సత్యనారాయణ (సీనియర్) కనకారావు, ఇమ్మానువేలు, రాయలు సత్యానందంగారలు మాట్లాడిరి, శ్రీయుతులు పి యస్ రావు, ఆవుల గోపాలకృష్ణమూర్తి, రామకోటేశ్వరరావుగారలు వధూవరులను ఆశీర్వదిస్తూ పంపిన సందేశాలను సభలో చదివిరి తమపరి నూతన దంపతులు తగు రీతిని సమాధానమిచ్చిరి,

.....

విదేశాలనుండి నౌకల కొనుగోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25

'కొత్తనౌకలనుగాని పాత నౌకలనుగాని కొనుగోలు చేయడం అనేది విదేశీ ద్రవ్యం లభించడంపై ఆధారపడిఉంటుంది. విదేశీ ద్రవ్యం సమకూడితేనేగాని తీరేదేశంనుండి నౌకలను కొనడానికి ఒక నిర్దిష్టమైన కార్యక్రమం అంటూ ఏర్పాటుచేసుకోడానికి అవకాశం ఉండదు. కపాసు యెన్నుల రూపంలో ఋణాన్ని యివ్వడానికి అంగీకరించింది యుగోస్లావియా అంగీకరించింది.

పశ్చిమ మండల నౌకావ్యాపార సంస్థ 7500 టన్నుల టాంకర్ను నిర్మించి యివ్వవలసిందిగా ఒక జపాను నౌకా నిర్మాణ సంస్థకు ఆర్డరు యిచ్చింది. పశ్చిమ మండల నౌకా వ్యాపార సంస్థగాని, తూర్పు మండల నౌకా వ్యాపార సంస్థగాని జపానుకు యింకా ఒకటి రెండు ఆర్డర్లు యివ్వవచ్చును.

యుగోస్లావియా నౌకా నిర్మాణలతో రాయబారాలు జరుగుతున్నాయి. ఈరాయబారాలు జయప్రదం అయినట్లయితే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న కంపెనీలు ఆ దేశానికి ఒకటో రెండో ఆర్డర్లుయివ్వవచ్చును" అని రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలో స్టేటు మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ లోకసభలోఈవేళ శ్రీ పంగార్కరు ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

తూర్పు ఆసియాలో ఉద్రిక్తత

తగ్గడానికి ప్లాక్ హాంశాంతి మహాసభ తోడ్పాటు

మద్రాసు, ఆగస్టు 25

ఇటీవల ప్లాక్ హాంలో జరిగిన శాంతి మహాసభ చర్చలు పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతను తగ్గించడానికి బాగా దోహదంచేసినట్లు ఆ సమావేశంలో పాల్గొని వచ్చిన అఖిలభారత శాంతి మహాసభ కార్యదర్శి శ్రీ పరమేశ్వరన్ అన్నారు

సుమారు 80 దేశాలనుండి 1200 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చారనీ జూలై 15 నుండి 22 వరకూ మహాసభ జరిగిందనీ ఆయనన్నారు. భారత దేశంనుండి శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ నాయకత్వంలో 76 గురు ప్రతినిధులు వెళ్లారు. అందు నల్గురు పార్లమెంటు సభ్యులున్నారు ఆంధ్రప్రదేశ్ శాసన సభా సభ్యులు ప్రముఖ న్యాయవాది అయిన శ్రీ దూర్వాసుల వెంకట సుబ్బారావు (పెద్దాపురం) కూడ ఉన్నారు.

మహాసభ చర్చలలో భారత ప్రతినిధి వర్గం ముఖ్య పాత్రను నిర్వహించినదని ఆయనన్నారు. అణుప్రయోగాల్ని నిషేధించాలనే విషయంపైనే గాక అణుఆయుధాల్ని వివిధ దేశాలకు పంపిణీచేయడాన్ని కూడ నిలిపివేయాలని ఆ మహాసభ అభ్యర్థించినది. నిరాయుధీకరణను సాధించడానికి శిఖరాగ్ర సమావేశం జరగాలని కూడ మహాసభ కోరింది.

వలస తత్వం ఉన్నంత కాలం ప్రపంచ శాంతి పరిపోషణ సాధ్యంకాదని ఈ మహాసభ తొలిసారిగా ప్రకటించినది.

ఆసియా ఆఫ్రికా దేశాలకు చెందిన 500 మంది ప్రతినిధుల ప్రత్యేక సమావేశం కూడ జరిగిందని శ్రీ పరమేశ్వరన్ అన్నారు.

నిరాయుధీకరణ ఒక్కటే అభివృద్ధి చెందని దేశాలు పురోగమించడానికి మార్గమని మహాసభ ఏకగ్రీవంగా నిర్ణయించినదని ఆయనన్నారు. చైనా ప్రతినిధి వర్గంలో 35 గురున్నారు. కుయే మోజో నాయకత్వం వహించారు.

—...

అమెరికన్ నేత్ర వైద్యుల ఇండియా పర్యటన

మరి ఆరు ఆసియా దేశాలలో కూడా

న్యూయార్కు, ఆగస్టు 25

భారతదేశం, సింహళం మొదలైన 7 దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలలో అమెరికన్ నేత్ర వైద్యులు ఎనమండుగురు పర్యటించటానికి సన్నాహాలు చేస్తున్నారు. వారు సింగపూర్, హాంగ్ కాంగ్ కూడా సందర్శిస్తారు.

డాక్టర్లు, ఔషధాలు, వైద్య పరికరాలు మొదలైన వాటిని ఇతర దేశాలకు పంపే నిమిత్తం అమెరికన్ డాక్టర్ల బృందం స్థాపించిన ప్రయివేటు సంస్థ మెడికో ఏర్పాటుచేసిన ఈ పర్యటనలాలుగు మొదలు ఆరువారాలవరకూ ఉంటుంది.

దక్షిణఆసియాలో డాక్టర్లతోనూ, వైద్య సంస్థలతోనూ స్నేహ సంబంధాలు పెంపొందింప చేసుకొనటం ఇటువంటి పర్యటనలు ఇకముందుకూడా జరిగేలాగ చూడటం ఈ పర్యటన లక్ష్యమని న్యూయార్కు మెడికో సభ్యుడు డాక్టరు పీటర్ కి మాండుశాన్ అన్నారు.

ఆ ఎనమండుగురు డాక్టర్లు సెప్టెంబరు రెండవ తేదీ ప్రాంతాన విమానంలో ఇక్కడనుంచి బయలుదేరి సెప్టెంబరు 9వ తారీఖు ప్రాంతాన కొత్తఢిల్లీ చేరుతారు. వారు మద్రాసు, కలకత్తాకూడా సందర్శించాలని అనుకొంటున్నారు.

అమెరికాలో ఒక అప్తాల్మాలజీ (నేత్రవైద్యం) అకాడమీ ప్రెసిడెంటు డాక్టరు విలియమ్ హోమ్స్ అబ్బాందానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఆ పర్యటనలో వారు స్థానిక వైద్యుల సమావేశాలలో ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యక్ష ఉదాహరణలతో నూతనవిషయాలు తెలియచెబుతారు. ఆస్పత్రులను, నేత్రవైద్యులనూ కలుసుకొంటారు. వారు పర్యటించే దేశాల డాక్టర్లను వ్యక్తిగతంగా కలుసుకొని పరిచయం చేసుకొంటారు అసియాకు చెందిన అనేకమందిడాక్టర్లతో మెడికో ఎన్నోసంవత్సరాలనుంచి స్నేహసంబంధాలు పెట్టుకొంటున్నది.

—

కొత్త అసిస్టెంట్ సర్జన్లు

హైదరాబాద్, ఆగస్టు 25

ఈ క్రింది వైద్య శాస్త్ర పట్టభద్రులు శాశ్వతాధికారంగా అసిస్టెంట్ సర్జన్లుగా నియమించబడినారు. శ్రీమతి డి. వి. జనపూర్ణ చౌదరి, కుమారి కె. ఆర్. రుక్మిణి, కుమారి కుంతికీర్తి నాయుడు, కుమారి రాజమణి, మహ్మద్ ఫరూకి, వెంకట ఈశ్వర్ పటాలే రామప్రసాద్, కె చంద్రమౌళీశ్వరరావు, లాలగోపాల్ బెనర్జీ, కె విష్ణుమూర్తి, కరణ్ ప్రసాద్ గవే, వి. రామలింగం, గోపాలరావు పాటిల్, నారాయణరావు పడ్యాల్, జానప్రకాశ శర్మ.

నౌకావ్యాపార సలహా సంఘసమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 25

భారతదేశంనుంచి సరుకుల ఎగుమతికి ఓడల యజమానులు పక్షపాతంతో హెచ్చు రేట్లను వసూలుచేస్తున్నందున భారతదేశం కొత్తగా ఎగుమతి చేయడం మొదలు పెట్టిన వస్తువులకు ఓడలలో చోటు దొరకని కారణంగాఎగుమతి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మంగళవారంనాడుఇక్కడ జరిగిన ఎగుమతి వ్యాపారుల సలహా సంఘంసమావేశంలో చర్చకువచ్చాయి కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ ఆర్. యల్. గుప్తా, యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భారతదేశం నుంచి నేరుగా నౌకల సర్వీసు లేని ప్రాంతాలకు అట్టి సౌకర్యాలను కల్పించి, ఎగుమతి వ్యాపారులు భరించగలిగేటట్లుగా రవాణా ఛార్జీలను సవరించి, ముందుగానే వాటిని ప్రకటించాలనీ నౌకావ్యాపార సంస్థలకు యీ సమావేశం సూచించింది

హెచ్చు రేట్లవిషయమై నష్టపరిహారాదులను పరిశీలించడానికి తమకు తగినంత సిబ్బంది ఉన్నదనీ అవసరమనితోస్తే ఛార్జీల తగ్గింపు కూడ జరుగుతుందనీ, ఏ సరుకుకైనా దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలు కోరిన మీదట తెలుపుతామనీ, అయితే రేట్ల షెడ్యూలును ప్రకటించడం వీలుగాదనినౌకావ్యాపార సంస్థల ప్రతినిధులు చెల్లడించారు. ప్రస్తుతం వలె అన్ని సరుకులకు ఒకే రేట్లు గాక కొన్ని సరుకులకు ప్రత్యేక రేట్లు ప్రకటించడానికి ఓడల యజమానుల ప్రతినిధులు అంగీకరించారు.

విశాఖపట్టణం, కలకత్తా, బొంబాయి, కొచ్చిన్ రేవులలోని పరిస్థితులను సమీక్షించి, మద్రాసు, కొచ్చిన్, కాండ్లా, సౌరాష్ట్రం రేవులనుంచి వసూలు చేసే అదనపు ఛార్జి రద్దు చేయాలన్న విషయంచర్చకు వచ్చింది. కాండ్లా, సౌరాష్ట్రం రేవులలో యీ అదనపు ఛార్జీటన్నుకు 10 రూ లనుంచి 5 రూ లకు యిప్పుడు తగ్గించారు. మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్టణం, కాండ్లా, సౌరాష్ట్రం రేవుల్లో యీ ఛార్జీలను యింకా తగ్గించడానికి యజమానులకు సిఫారసు చేస్తామని యీ ప్రతినిధులు అంగీకరించారు. రవాణాలో ఆలస్యాలు తగ్గిపోయాయనీ, విశాఖపట్టణం రేవుకు భిలాయ్ ఫ్యాక్టరీకి వచ్చే సరుకు విషయములో కూడ ఆలస్యంజరుగడంలేదనిచెప్పారు.

.....

కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలకు విద్యుచ్ఛక్తి

సరఫరా చేయాలని మంత్రి శ్రీ జె. వి. కె. విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 25

శ్రీయుతులు జి. ఎల్లమందారెడ్డి ఎం.ఎల్.ఏ;ఎస్. కాశిరెడ్డి ఎం.ఎల్.ఏ; ఇరిగేషన్ పవర్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావును కలుసుకొని జాబులు నీటిపైనే వ్యవసాయం ఆధారపడి ఉన్న కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలకు మచ్‌కండ్ ప్రాజక్టునుండి సత్వరము విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. 16 00 మంది రైతుల సంతకాలతో మరొక పిటీషన్‌ను యిచ్చారు

ఈ విషయమైతగుచర్యల్ని గైకొంటానని మంత్రి హామీ యిచ్చారు.

—

మున్సిపల్ కార్మికుల విజయోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 25

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్మికుల బహిరంగ సభ సుల్తాన్ బజార్‌లోని రఘునాథ్ బాగ్‌లో నిన్న జరిగింది, చర్యాసంఘ కన్వీనర్ శ్రీ టి. గోవిందసింగ్ అధ్యక్షత వహించారు.

శ్రీ గోవిందసింగ్ తనప్రసంగంలో కార్మికులు తమసమరంవలన సాధించుకొన్న విజయాల్ని వివరించారు. ఇంతవరకూ మున్సిపాలిటీ ఉద్యోగులకు పే కమిటీ అధికారం వర్తించకుండాచేశారన్నారు. హనుమంతరావు కమిటీ కూడ మునిసిపల్ పనివారలను గురించి ఏమీ చెప్పలేదు, పే కమిటీ మున్సిపల్ పనివారల జీతాల వ్యవస్థను కూడ పరిశీలిస్తుందనే హామీ కార్మిక విజయం ఆగస్టు 1 నుండి మున్సిపల్ పనివారలకు నగర భత్యం కూడ యివ్వబడుతుంది తక్కువ జీతంవారికి రు. 1 50,000 ఖర్చుతో డ్రెస్‌లు యివ్వబడుతాయి. వర్గీకరణ ఉంటుంది, ఏడు అభ్యర్థనలూ చెంచేరడంతో 1950 లో ప్రారంభమైనసమరం విజయవంతంగా ముగిసింది.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పనివారలసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ అమర్‌నాథ్ బర్మన్ కూడ కార్మిక విజయాల్ని గురించి ప్రసంగించారు. ఇంకా అన్వర్ బేగ్, ఎ. ఎస్. వెంకటస్వామి ప్రభృతులు ప్రసంగించారు. [ఎ. ఎస్. ఎస్.]

భాక్రానంగల్ ప్రాజెక్టు పురోగతి



ప్రథమ పంచవర్షప్రణాళికలో చేర్చబడి ద్వితీయ పంచవర్షప్రణాళికలో కొనసాగించబడుతున్న బహుళోద్దేశమైన ప్రాజెక్టులో భాక్రానంగల్ ప్రాజెక్టు ఒకటి ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత, దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 10 లక్షల టన్నులు పెరుగుతుంది పొడుగు పింజపత్తి ఉత్పత్తి 600,000 బేళ్ళు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టు భారతదేశంలోని వాయవ్య ప్రాంతంలోని అనేక పారిశ్రామిక పథకాలకు చౌకగా విద్యుత్తును సరఫరా చేస్తుంది. న్యూఢిల్లీకి గూడా విద్యుత్తును సరఫరా చేస్తుంది. నంగల్ వద్ద ఒక ఎరువులయంత్రాగారం నిర్మించబడుతోంది. ఈయంత్రాగారం ఏడాదికి సుమారు 400 000టన్నుల ఎరువును ఉత్పత్తి చేస్తుంది. 160,000 కిలోవాట్ల విద్యుత్తు దీనికింద ఖర్చు అవుతుంది. భాక్రా ఆనకట్ట, విద్యుత్తు యంత్రాగారం 1960 నాటికి పూర్తి అవుతాయి ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 185 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

1 వ చిత్రంలో భాక్రా ఆనకట్ట నిర్మాణం పురోగతిని చూడవచ్చును.
2 వ చిత్రంలో భాక్రా స్పిల్వేల నిర్మాణ కార్యక్రమాన్ని చూడవచ్చును.
3 వ చిత్రంలో భాక్రా పవరుహౌసు నిర్మాణాన్ని చూడవచ్చును.
4 వ చిత్రంలో నంగల్ ఆనకట్టను చూడవచ్చును.

భీమా కార్పొరేషన్ డబ్బు ప్రభుత్వ సెక్యూరిటీలకే

ఇతర పెట్టుబడులకు 15 శాతమే: లోకసభలో ఆర్థికమంత్రి కొత్త విధానంపై ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 25

జీవిత భీమా కార్పొరేషన్ కొత్త పెట్టుబడి విధానాన్ని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో ఒక ప్రకటన ద్వారావెల్లడించారు.

ఈవిధానం ప్రకారం జీవితభీమా కార్పొరేషన్ పెట్టుబడులు మూడు వర్గాలుగా విభాగించడం జరుగుతుంది. మొదటిది ప్రభుత్వ మరియుఅప్రూవ్డ్ సెక్యూరిటీలు, రెండవది భీమాచట్టంలోని సెక్షన్ 27 (ఎ) క్రింద పెట్టుబడులు. మూడవది యితర పెట్టుబడులు. మొత్తం నిధులలో ఎక్కువ భాగం ప్రభుత్వ సెక్యూరిటీలలో ఉంటుంది. ఇతర పెట్టుబడులకు 15శాతం కంటె ఎక్కువ మిగలదు.

ఈకొత్త విధానాన్ని ప్రభుత్వము రూపొందించడానికి ముందు భీమా కార్పొరేషన్ మరియురిజర్వు బ్యాంకును సంప్రతించడం జరిగిందని శ్రీ మురార్జీదేశాయ్ అన్నారు.

ఈకొత్త విధానం పాలసీదారుల డబ్బుకు భద్రతనిస్తుందని శ్రీదేశాయ్ అన్నారు. సుమారు 240 కంపెనీలను ఒకే కార్పొరేషన్‌గా నెలకొల్పడం వలన కలిగిన మార్పులకుఅనుగుణంగా ఈకొత్తవిధానం నిర్ణయించబడిందని ఆయనన్నారు.

—

అక్టోబర్ ఎ. ఐ. సి. సి. సమావేశానికై ఆహ్వాన సంఘం

శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 25

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం రాష్ట్ర మంత్రులుమరియు ఇంటనగరాల మేయర్లు తదితర ప్రముఖుల సమావేశం గత రాత్రి హైదరాబాదులో అక్టోబర్ నెల 24, 25, 26 తేదీలలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశ సందర్భంగా చేయవలసిన ఏర్పాట్ల చర్చించడానికై జరిగినది. ఆ సమావేశంలో ఎ పి సి సి. అధ్యక్షులు పిడతల రంగారెడ్డి అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పరచడానికి నిర్ణయం జరిగింది.

ఎ. ఐ సి. సి. సమావేశం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతుంది ఇది నగరానికి మధ్య భాగంలో ఉన్నది. సెప్టెంబరు 4 వ తేదీన ఆహ్వాన సంఘం తొలి సమావేశం జరుగుతుంది ఇందు ఎ ఐ. సి. సి. సమావేశం సందర్భంగా వివిధ ఉపసంఘాలు ఏర్పరచబడుతవి. ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుం, దాతల నుండి తీసుకోవాల్సిన విరాళాల విషయం నిర్ణయాలు తీసుకొనబడగలవు.

నవంబర్‌లో శ్రీవేదాంత కవికి సన్మానం

అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నర్సరాజు అధ్యక్షుడుగాసన్మానసంఘంఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 25

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కవులలో ఒకరైన శ్రీ వేదాంత కవికి నవంబర్ మొదటి వారంలో హైదరాబాన్‌లో సన్మానం చేయడానికి నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నర్సరాజు అధ్యక్షుడుగా శ్రీ చింతలపాటి వరప్రసాదపూర్తి రాజు, ఎం, ఎల్. ఏ. శ్రీ అల్లూరి బాపినిడు, ఎం. ఎల్. ఏ. లు ఉపాధ్యక్షులుగా. న్యాయవాది శ్రీ ఎస్. మాలకొండారెడ్డి కార్యదర్శిగా, న్యాయవాదులు శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ వేణుగోపాలరెడ్డి సంయుక్త కార్యదర్శులుగా శ్రీ వేదాంత కవి సన్మాన సంఘం ఏర్పడింది.

సన్మానసంఘ సభ్యులుగా డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు, దామోదరం సంజీవయ్య, కృష్ణస్వామి ముదిరాజ్, నారాయణ స్వామి (సికింద్రాబాద్ మేయర్) వావిలాలగోపాలకృష్ణయ్య చల్లపల్లి రాజా, ముళ్ళపూడిహరిశ్చంద్రప్రసాద్, ఎం.ఆర్. అప్పారావు, ఆర్. వి. రామకృష్ణరాజు, అలపాటి వెంకట్రామయ్య, కొత్తూరి సీత్తయ్యగుప్త, జువ్వాది లక్ష్మయ్య (శాసనసభ్యులు), శ్రీ కాళోజి నారాయణరావు, (ఎం.ఎల్ సి), పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. విజయరంగం, దాశరథి, సి. నారాయణరెడ్డి డా॥వి. రామరాజు, ప్రభుత్వ ప్లీడర్ శ్రీఎం ఎస్. రామచంద్రరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. ఎ. రామారావు, బార్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి.వి రమణారావు శ్రీమతి దయాశీలాదేవి, న్యాయ